




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | మంగళవారం 8, జులై 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ.6/-


# వైద్యం ముసుగులో ప్రజల ప్రాణాల దోపిడి!

- అర్హతలేని వైద్యం... అధికారుల మౌనం!
- ప్రజల ఆరోగ్యాన్ని చులకన చేస్తున్న నకిలీ ఆసుపత్రులు!

అక్షర విజేత షాబాద్

షాబాద్ మండల కేంద్రంలో నకిలీ వైద్యుల అనుమానాస్పద వైద్యం ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. నాలుగు రోజుల క్రితం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ మహేష్ కుమార్, వైస్ చైర్మన్ డా. గుండగని శ్రీనివాస్ షాబాద్‌లోని ఏడు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్సలు నిలిపివేయాలని స్పష్టంగా ఆదేశించినా, ఆ ఆదేశాలు కేవలం రెండు రోజుల బాగోతంగా మారిపోయాయి. మూడవ రోజే ఆసుపత్రులు మళ్లీ తెరచుకుని, డాక్టర్లే లేని పరిస్థితుల్లో నర్సులు సెలైన్ బాటిల్లు పెట్టడం, ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి ప్రమాదకర వైద్య చర్యలు చేపడుతున్నారు. ఒక్కో సెలైన్‌కి రూ.500, ఇంజెక్షన్‌కి రూ.150 వసూలు చేస్తుండడం జనం ఆగ్రహానికి కారణమైంది.



# బ్రిక్స్ దేశాలపై 10శాతం సుంకాలు విధిస్తా



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు




## విద్యార్థులు సామాజిక బాధ్యత తీసుకోవాలి

- అట్టహాసంగా స్నాతకోత్సవం
- 564 బంగారు పతకాలు,
- 387 పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం
- తెలంగాణ జిష్ణుదేవ్ వర్మ

## 10 ఉమ్మడి జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల నియామకం

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్ఠం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక చర్యలు చేపట్టింది. సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించిన టీపీసీసీ, తాజాగా 10 ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఇప్పటికే నియామకాలు చేపట్టిన కాంగ్రెస్, ఇప్పుడు జిల్లాలపై దృష్టి సారించింది. ఈ నియామకాల అనంతరం ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నూతన ఇన్‌ఛార్జ్‌లతో జూమ్ వేదికగా సమావేశమయ్యారు.

## 2025 తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల




అక్షర విజేత, హైదరాబాద్:

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన తెలంగాణ ఐసెట్ ఫలితాలు ఇవాళ విడుదలయ్యాయి. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ) కార్యాలయంలో ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. పరీక్షకు హాజరైన అభ్యర్థులు తమ ఫలితాలను, ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ https://icet.tgche.ac.in ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఫలితాలతో పాటు తుది 'కీ'ని కూడా విడుదల చేశారు. ఐసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు.



# అంతరిక్ష కిటికి..చూపిస్తుంది మీకు

- 7అద్దాల కిటికీలతో ఉన్న గాజు గది..!
- ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే దృశ్య విందు
- ఏడు కిటికీల కీలక పాత్ర
- నాసా వెనకడుగు.. ముందుకొచ్చిన ఐరోపా
- శకలాలు, ఉల్కల నుండి రక్షణ

మన ఇంట్లోని కిటికీ ద్వారా కేవలం వీధి వరకు మాత్రమే కనిపిస్తుంది. కానీ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఓ ప్రత్యేక కిటికీ ద్వారా భూమి మొత్తాన్ని, అంతరిక్ష విహంగమయ్యే దృశ్యాలను కూడా చూడగలం. ఈ అద్భుత విండో పేరు "కుపోలా". భూమి నుండి సుమారు 400 కిలోమీటర్ల ఎత్తులో ఉండే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి ఇది భాగంగా ఉంది. వ్యోమగాములు దీనివద్దకు చేరినప్పుడు, భూమి అందాన్ని చూసి ఆశ్చర్యపోతారు. "కుపోలా" అనే పదం ఇటాలియన్ భాషలో "గుమ్మడిదానంలాంటి గుడారం" లేదా "డోమ్" అనే అర్థాన్ని కలిగి ఉంటుంది. గత శనివారం భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇక్కడ పలు శాస్త్రీయ ప్రయోగాలు చేశారు. ఈ సందర్భంగా తీసిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

అక్షర విజేత, హైదరాబాద్

# అంతరిక్ష కిటికి..చూపిస్తుంది మీకు

**7అద్దాల కిటికీలతో ఉన్న గాజు గది..!**

1990 ల్లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర నిర్మాణం మొదలుపెట్టారు. దీనిలో పలు మాడ్యుళ్లు ఉన్నాయి. వీటిల్లోని ట్రాంక్విలిటీ అనే మాడ్యూల్‌ను 2010లో డిస్కవరీ స్పేస్ షెటిల్ సాయంతో ఐఎస్ఎస్‌కు చేర్చారు. దీంతోపాటు కుపోలా అనే ఏడు అద్దాల కిటికీలతో ఉన్న గాజు గది వంటి దానిని కూడా పంపించారు. ఇది 2.95 మీటర్ల చుట్టుకొలత.. 1.5 మీటర్ల ఎత్తుతో ఉంటుంది. దీని బరువు 1,880 కిలోలు. మధ్యలో ఓ భారీ అద్దపు కిటికీ.. చుట్టూ ఆరు గాజు కిటికీలతో పుష్పం డిజైన్‌ను తలపిస్తుంది. అతిపెద్దదైన విండో వృత్తాకారంలో 80 సెంటీమీటర్లు ఉంటుంది. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి కుపోలాను ఐఎస్ఎస్‌కు అనుసంధానించి 15 ఏళ్లు పూర్తయింది.

**ఏడు కిటికీల కీలక పాత్ర**

ఈ ఏడు కిటికీల మాడ్యూల్ ఫోటోగ్రఫీకి అసాధారణమైన వ్యూ పాయింట్‌ను అందించడమే కాకుండా, కెనడియన్ స్పేస్ ఏజెన్సీ రోబోటిక్ ఆర్మ్, కెనడార్మ్ 2 విన్యాసాలు, ఇన్‌కమింగ్ స్పేస్‌క్రాఫ్ట్‌ను డాకింగ్ చేయడం, స్పేస్‌వాక్‌ల జాగ్రత్తగా ఆర్కెస్ట్రేషన్ వంటి బాహ్య కార్యకలాపాలను పర్యవేక్షించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

**ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే దృశ్య విందు**

ఈ ఏడు కిటికీల చిత్రాలు శాస్త్రీయంగా ముఖ్యమైనవి మాత్రమే కాదు, మన గ్రహం దుర్బలత్వం, వైభవాన్ని చూపిస్తాయి. సున్నితమైన నీలిరంగు కాంతితో కప్పబడిన భూమి, విశాలమైన అంతరిక్ష నేపథ్యంలో ప్రశాంతంగా ఎంతో నిర్మలంగా భూగ్రహం కనిపిస్తుంది. విశ్వం నుండి వచ్చిన ఈ తాజా దృశ్య విందును ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తుండగా, శాస్త్రీయ అన్వేషణకు ఒక దీపస్తంభంగా ఈ విండో పనిచేస్తుంది.

**నాసా వెనకడుగు..ముందుకొచ్చిన ఐరోపా**

కుపోలా రాక ముందు వ్యోమగాములు భూమిని చూడాలంటే కేవలం ఒక కిటికీ మాత్రమే ఉండేది. తొలుత నాసా-బోయింగ్ కలిసి కుపోలాను నిర్మించాలని అనుకున్నాయి. కానీ, వ్యయ నియంత్రణలో భాగంగా దీనిపై వేటు వేశాయి. అప్పట్లో నాసాతో ఉన్న బార్టర్ ఒప్పందం ఆధారంగా, ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ) 1998 లో దీన్ని తన బాధ్యతగా తీసుకుంది. ఎలినియా స్పాజియో అనే సంస్థ దీని రూపకల్పన, అభివృద్ధి, అంతర్గత నిర్మాణ బాధ్యతలు స్వీకరించింది.

**శకలాలు, ఉల్కల నుండి రక్షణ**

కుపోలా విండోలపై అంతరిక్షంలో తూళ్ళే శకలాలు, ఉల్కల వల్ల హాని కలగకుండా, ప్రత్యేకమైన షట్టర్లు అమర్చారు. వీటిని నాబ్ సహాయంతో మాత్రమే తెరవవచ్చు. అవసరమైనప్పుడే ఇవి తెరవబడతాయి. ఈ విండో ద్వారా అంతరిక్ష కేంద్రం బయట భాగాన్ని ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. అంతే కాకుండా, రోబోటిక్ చేతుల కదలికలను గమనించేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఇక విధులు లేని సమయంలో వ్యోమగాములు ఇక్కడికి వచ్చి భూమి, అంతరిక్ష అందాలను వీక్షిస్తూ విశ్రాంతి తీసుకుంటారు. "కుపోలా అనేది వ్యోమగాములను భూమితల్లితో మానసికంగా అనుసంధానించే నాళములాంటి అద్భుతం" అని ఈ ప్రాజెక్టును నిర్మించిన ఐరోపా సంస్థ ఎలినియా స్పాజియోకు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ డోరియాన్ బఫ్ అన్నారు.

# 10 ఉమ్మడి జిల్లాలకు కొత్త ఇన్‌ఛార్జ్‌ల నియామకం



రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన విధివిధానాలను వారికి స్పష్టంగా వివరించారు. త్వరలోనే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేతలంతా తక్షణమే క్షేత్రస్థాయిలో విధుల్లో చేరాలని ఆమె దిశానిర్దేశం చేశారు.

**ఉమ్మడి జిల్లాల వారీగా నియమితులైన ఇన్‌ఛార్జ్‌ల వివరాలు:**

ఖమ్మం: వంశీచంద్‌రెడ్డి
నల్గొండ: సంపత్ కుమార్
వరంగల్: అడ్లూరి లక్ష్మణ్
మెదక్: పొన్నం ప్రభాకర్
హైదరాబాద్: జగ్గారెడ్డి
మహబూబ్‌నగర్: కుసుమ కుమార్
ఆదిలాబాద్: అనిల్ యాదవ్
కరీంనగర్: అద్దంకి దయాకర్
నిజామాబాద్: అజ్మతుల్లా హుస్సేన్
రంగారెడ్డి: శివసేన రెడ్డి

# విద్యార్థులు సామాజిక బాధ్యత తీసుకోవాలి

**అక్షర విజేత, కేయూ క్యాంపస్ (వరంగల్),**

విద్యార్థులు డిగ్రీలతో పాటు దేశాభివృద్ధికి, సమాజ అభివృద్ధికి బాధ్యతలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్, కాకతీయ విశ్వవిద్యాలయ కులపతి జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 23వ స్నాతకోత్సవం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ కాకతీయ విశ్వవిద్యాలయానికి ఘన చరిత్ర ఉందన్నారు. విశ్వవిద్యాలయం ఏర్పడి 50ఏళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో విద్యార్థులు డిగ్రీలు తీసుకోవడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. 672 ఎకరాలలో 23 విభాగాలు, ఏడు కళాశాలలు, 500 అనుబంధ కళాశాలలతో ఉత్తర తెలంగాణ (%చీశీతీ్ష ఎవశ్రీఞఅస్త్రఞఱ%) లో మంచి పేరున్న విశ్వవిద్యాలయం అన్నారు. ఇక్కడ విద్య అభ్యసించిన వారు సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**564 బంగారు పతకాలు**

యూనివర్సిటీలో విద్యార్థులకు 564 బంగారు పతకాలను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రదానం చేశారు. అలాగే 387 పీహెచ్‌డీ పట్టాలను అందజేశారు. కార్యక్రమానికి మరో అతిథిగా శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు గ్రహీత, ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యులు, పూర్వ ఉపకులపతులు, వివిధ విభాగల డీన్లు, పరీక్షల విభాగం అధికారులు, పాలు విభాగాల కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘన స్వాగతం పలికిన మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్లు

హనుమకొండ: వరంగల్ ఎన్ఐటి కి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా ఛైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.



ఇవాళ కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ వరంగల్ ఎన్ఐటీకి చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు స్వాగతం పలికిన వారిలో వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ బిద్యాధర్ సూబుది, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఈవీ. శ్రీనివాస్ రావు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ భావు సింగ్, ఇతర అధికారులు ఉన్నారు.

# 2025 తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదల

కౌన్సిలింగ్ ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ సీట్లను కేటాయిస్తారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ, నల్గొండ తరపున %ఱ+జఎజు% నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష జూన్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో జరిగిన విషయం తెలిసిందే.

# బ్రిక్స్ దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తా




బ్రిక్స్ సదస్సు వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హెచ్చరికలు చేశారు. బ్రిక్స్ అనుకూల దేశాలపై 10 శాతం అదనపు సుంకాలు తప్పవని ట్రంప్ హెచ్చరించారు. బ్రిక్స్ దేశాలు అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ట్రూత్‌లో పోస్టు రాసుకొచ్చారు. 'అమెరికా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బ్రిక్స్ అనుకూలంగా ఉన్న ఏదేశానికైనా అదనంగా 10 శాతం సుంకాలు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులూ ఉండవు' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. బ్రెజిల్ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేళ ట్రంప్ నుంచి ఈ హెచ్చిరకలు రావడం సంచలనంగా మారింది.

# వైద్యం ముసుగులో ప్రజల ప్రాణాల దోపిడి!



డాక్టర్ డిగ్రీలు లేని వ్యక్తులు ప్రజల భయాన్ని ఉపయోగించుకుని వైద్యులుగా వ్యవహరిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నకిలీ వైద్యుల జాబితాలో బాలరాజ్, అంజద్, ఇమ్రాన్, వెంకటేష్, ఆంజనేయులు, ముస్తఫా లాంటి పేర్లు వినిపిస్తున్నాయి. అనుమతులు లేకుండానే ఆసుపత్రులు నడుస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నాయి. కొందరు నర్సులు, ఆసుపత్రి సహాయకులు తామే వైద్యులమని వ్యవహరించడం వల్ల ప్రజల్లో భయాందోళనలు పెరిగిపోతున్నాయి. స్థానికులు అంటున్నారు %-% "ఒక్క డాక్టర్‌కి పోవాలంటే మాకు మైలు మేర ప్రయాణించాల్సి వస్తోంది. కానీ పక్కనే ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో డిగ్రీ లేని వ్యక్తి సెలైన్ పెడుతూ మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నాడు. ఇది తక్షణమే ఆపకపోతే ప్రాణహానికీ దారితీస్తుంది."ఇదే కాకుండా, ఈ ఆసుపత్రుల్లో రిజిస్ట్రేషన్లు లేని ఫార్మసీలు కూడా నడుస్తుండటం గమనార్హం. వైద్యం కోసం వచ్చిన గర్భిణులు, చిన్న పిల్లలు, వృద్ధులు ఇలా అందరిపై సరైన వైద్య పరిజ్ఞానం లేకుండా మందులు వాడిస్తున్నారు. పరీక్షలు లేకుండా ఇచ్చే మందుల వల్ల తీవ్రమైన దుష్పరిణామాలు ఎదురవుతున్నట్లు బాధితు లు చెబుతున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో ఆధునిక పరికరాలు లేకపోవడంతో, సమయానికి రోగుల పరిస్థితి దిగజారిపోతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణమే స్పందిం చి, డాక్టర్లు కాదనే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, నకిలీ ఆసుపత్రుల లైసెన్సులను రద్దు చేయాలి, అనుమతి లేని వైద్య కేంద్రాలను శాశ్వతంగా మూసివేయాలి, ప్రతి ఆసుపత్రిలో నిబంధనలు అమలయ్యేలా నిత్య తనిఖీలు జరగాలనే ప్రజల డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నా యి. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యతను ఇకనైనా అధికారులు చురుగ్గా చేపట్టాలని కోరుతున్నారు. లేకపోతే, ప్రజలు స్వయంగా పోరాటానికి దిగాల్సిన పరిస్థితి తలెత్తుతుందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి.



# బీహార్‌లో ఆర్జేడీకి ఎస్పీ మద్దతు



**అక్షర విజేత, హైదరాబాద్:**

బీహార్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఆర్‌జెడికి సమాజ్‌వాది పార్టీ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్ అన్నారు. నేడు ఆయన లక్నోలో సమాజ్‌వాది పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ%ొ% 'బీహార్ ఎన్నికల్లో లాలూ ప్రసాద్ యాదవ్‌జీ, తేజస్వియాదవ్‌జీకి మేము మద్దతు ఇస్తాము. ఉత్తరప్రదేశ్‌లో బిజెపి చేసిన మోసాలు అక్కడ బయటపడతాయి. ప్రజలకు నిజమేంటో తెలుస్తుంది. బీజేపీ నితీష్ పేరుని ఉపయోగిస్తోంది. కానీ ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయరు. నితీష్‌ని మేము ఒకప్పుడు ప్రధానమంత్రిగా చూపించాలనుకున్నాం. కానీ ఇప్పుడు చూడండి.. ఆయన ముఖ్యమంత్రి పదవి నుండి కూడా రిటైర్ అవుతారు. బీజేపీ ఆయనను బలవంతంగా పదవీ విరమణ చేయిస్తుంది.' అని అన్నారు.

అలాగే కాషాయపార్టీ మతపరమైన భావజాలంలో కపట వైఖరితో ఉంటుందని అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. అన్యాయం చేసేవారు, వివక్ష చూపేవారు, పిల్లలను రాజకీయాల కోసం ఉపయోగించుకునేవారు తమను తాము సనాతనీయులు అని పిలుచుకోలేరు అని ఆయన అన్నారు. ఇక ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశించి 'నేటి రాజకీయాల్లో కేవలం కాషాయ వస్త్రాలు ధరించినంత మాత్రాన ఒకరిని 'బాబా' లేదా యోగి అని చెప్పలేము. నిజమైన గుర్తింపు, ఆలోచన ప్రవర్తన నుండి వస్తుంది' అని వ్యాఖ్యానించారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల నుంచి బిజెపి దృష్టిని మళ్లిస్తోందని అఖిలేష్ విమర్శించారు. వారు ప్రాథమిక సమస్యలను చర్చించడానికి ఇష్టపడరు. కానీ ప్రజలు సరైన సమయం కోసం వేచి చూస్తున్నారు. 2027లో జరిగే ఉత్తరప్రదేశ్ ఎన్నికలు.. మీరు ఇంతకుముందు చూడని ఇతర పోల్‌ల మాదిరిగా ఉంటాయి అని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు



**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కేవలం పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఇప్పుడు రైతుబంధు నిధులను విడుదల చేస్తోందని ఆయన ఆరోపించారు.

సోమవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన గత బీఆర్ఎస్ పాలనను ప్రస్తుత ప్రభుత్వంతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ రైతుల అవసరాలు గుర్తించి నాట్లకు, నాట్లకు మధ్య రైతుబంధు ఇచ్చారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓట్లకు, ఓట్లకు మధ్య రైతుబంధు ఇస్తోంది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసమేనని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, గ్రామాల్లో ఎరువులు, యూరియా కొరత తీవ్రంగా ఉందని హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వం రైతుల అవసరాలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్ల పాలన కుంటుపడిందని ఆయన ఆరోపించారు.

## మృత్యుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**బి ఆర్ ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనీల్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

కోట్ పల్లి మండల జిన్నారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు పరమటి బూపాల్ కూతురు సోమవారం మరణించడంతో విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ కోట్ పల్లి మండల అధ్యక్షులు సుందరి అనిల్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబం కు 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో బి ఆర్ ఎస్ పార్టీ మండల్ జెనరల్ సెక్రెటరీ హుసేన్, మండల్ యూత్ ఉప అధ్యక్షులు బోహిని వీరేశం,నాయకులు హాశం,ప్రభాకర్, సిరిపురం వీరేశం, షరీఫ్,చాకలి వీరేశం, సిద్దు, పెంటయ్య,మృతుల కుటుంబ సభ్యులకు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినందుకు జిన్నారం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ తరపున సుందరి అనీల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**అంతమొళ్ళ సంజీవ్ కుమార్ అడ్వకేట్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



వికారాబాద్ జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం పై దాడి హేయమైన చర్య అని,యావత్ భారత దేశ ప్రజలకు దారి చూపిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలనీ అంతమోల్ల సంజీవ్ కుమార్ అన్నారు. సోమవారం అడ్వకేట్ అంతముల్ల సంజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. మహనీయులు మనకు భవిష్యత్తులో ఎలా మెలగాలో మార్గ నిర్దేశం చేస్తారని, అలాంటి వారి విగ్రహాలను ధ్వంసం చేస్తే పోలీస్ వారు గుర్తించి వెంటనే వారికి తగిన శిక్ష పడే విధంగా చూడాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నీతిమాలిన పని చేయడానికి భయపడే విధంగా వారికి కఠిన శిక్ష విధించాలని అన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు, పెన్షన్ లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.సి ఎం ఓ ప్రజావాణి కి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా ఓల్డ్ విలేజ్ లో ఘనంగా మోహరం వేడుకలు

**-ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఓల్డ్ సిటీ గోల్డ్ మాన్ సూర్య భాయ్..**

**అక్షర విజేత, కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్లో ఘనంగా నిర్వహించిన మొహరం వేడుకల్లో పాల్గొని, ఓల్డ్ సిటీ గోల్డ్ మాన్ గా ప్రసిద్ధి పొందిన సూర్యా భాయ్ ని గోగికార్ శివకుమార్ మరియు నజీర్ గౌరవపూర్వకంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంమత సామరస్యానికి,సోదరభావానికి?జీవిత విలువలకు అద్దం పడింది.మతానుబంధం కంటే మనుషుల మధ్య ప్రేమ, గౌరవం ఎక్కువ అని ఈ వేడుకలు చాటి చెప్పాయి.మన కాప్రా డివిజన్లో ఐక్యతకు, అభివృద్ధికి నేను నిబద్ధుడిని.సమాజ సేవే నా ధ్యేయం %-% గోగికర్ శివకుమార్



# నాగారం టు ఘట్కేసర్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు..**
**- ఈ రోడ్డులో ఇప్పటివరకు ఐదుగురు మృతి ఇంకెంతమందిని బలిగుంటదో..**
**-రోడ్డు పనులు జరుగుతున్నాయి కావున వాహన దారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయండి**

**అక్షర విజేత, కీసర నాగారం:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలో, జూడియో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు మృతుడు నారపల్లి వాసి.ఈ రోడ్డు మొత్తం పూర్తి అయ్యేసరికి ఇంకా ఎంతమంది ప్రాణాలు బలిగొంటారో ఈ ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్లు.ఇప్పటికే సంవత్సరం గడిచింది బహుశా ఇప్పటివరకు 5 మంది దాకా ప్రాణాలు విడిచారు. రోడ్డు తవ్వుతున్నారు. కంకర వేసి వదిలేస్తున్నారు.



పెద్ద వాహనాలు ఆ కంకర పై నుండి వెళ్ళేసరికి అవి మధ్యలో వచ్చి ద్విచక్ర వాహనాలకు తగిలి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.ఈ రోడ్డు పెద్దగా చేసుదేమో గాని, వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. ఆ డస్ట్ శరీరంలోకి పోయి ఆస్పత్రుల పాలు అవుతున్నారు. ఆ కంకర వల్ల వాహనాలు పాడైపోతున్నాయి. ఆ డస్ట్ వల్ల వ్యాపారాలు మొత్తం దెబ్బతిన్నాయి. కనీసం ఒక దగ్గర కంప్లీట్ చేసి ఇంకొక దగ్గర మొదలు పెట్టకుండా ఈ కొన నాగారం నుండి ఆ కొన యమనంపేట దాకా త్రవ్వి కంకర వేసి వదిలిపెట్టారు.దీనిపైన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. లేదంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది..

# మనం చెట్టును కాపాడితే మనల్ని చెట్టు కాపాడుతుంది

**వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**





**అక్షర విజేత అశ్వారావుపేట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రం మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హరితహారం. వనమహోత్సవ కార్యక్రమం ఓపండుగ వాతావరణంలోజరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు అటవీశాఖ పోలీస్ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు. కార్యక్రమంలో భాగమయ్యారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో స్థానిక ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించి మొక్కల పెంపకం ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థులు నినాదాలు చేస్తూ గ్రీన్ ఇండియా కలను నెరవేర్చే దిశగా ముందడుగు వేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటి దానికి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సృజనాత్మక ప్లకార్డులు బాటిల్ గార్డెనింగ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. సుంకవల్లి వీరభద్రరావు. నండ్రు రమేష్. పాల్వంచ డీఎఫ్ఓ కే.దామోదర్ రెడ్డి

అశ్వారావుపేట,దమ్మపేట ఎఫ్ఆర్ఓలు మురళీ శ్రీనివాసరావు రెండు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది తహాశీల్దార్ సీహెచ్వీ రామకృష్ణ.మండల పరిషత్ ప్రత్యేక అధికారి పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ ప్రదీప్.ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఎంఈఓ పొన్నగంటి ప్రసాదరావు.ప్రధానోపాధ్యాయులు పి.హరిత.ఎన్.కొండలరావు.భావ్ సింగ్.టి.సంగీత.

సీఐ నాగరాజు రెడ్డి.అదనపు ఎస్ఐ వీ.రామ్మూర్తి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్లిం మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు అల్లు అనిత.తూము సంగీత.కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలలు ప్రారంభించిన వెంకటాపురం విద్యాశాఖ అధికారి



**అక్షరవిజేత,వెంకటాపురం/నూగురు :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు వెంకటాపురం మండలంలో యోగితా నగర్,శాంతి నగర్, మాట్లాగూడెం మరియు యాకన్నగూడెం గ్రామాలలో నూతన ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించడం జరిగింది.నూతన పాఠశాలల కార్యక్రమంనకు మండల విద్యాశాఖ అధికారి జివివి సత్యనారాయణ, లక్ష్మీ నగరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె రవీందర్, అలూబాక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి వెంకటరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాంబాబు, నర్సింహులు,రాజారావు, బర్లగూడెం మాజీ సర్పంచ్ కోర్సా నరసింహ మూర్తి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ,స్వరూప,భుజంగరావు, చందన,కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వారు, గ్రామ పెద్దలు, యువత, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొని వారి గ్రామానికి పాఠశాల మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఇందుర్తిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**అక్షర విజేత: చిగురుమామిడి:**



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను చిగురుమామిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ఆర్. సాయికృష్ణ జరిపిన తనిఖీల్లో ట్రాక్టర్‌ను నిలిపివేసి అవసరమైన పత్రాలు లేనందున ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు అనంతరం ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, సోమవారం రోజున గ్రామ శాఖ అధ్యక్షులు దూరు గిరి మాదిగ, జిల్లా కార్యదర్శి కొమిరె ఉపేందర్ మాదిగ సంయుక్తంగా ఘనంగా నిర్వహించారు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పతాక ఆవిష్కరణ గావించి వేడుకలను ప్రారంభించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు మందుల పరుశరాములు మాదిగ హాజరై మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఇంతటి సుదీర్ఘమైన ఉద్యమ పోరాటం చేసిన ఘన చరిత్ర ఎమ్మార్పీఎస్ తప్ప మరొకటి లేదని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, 31 సంవత్సరాలు,ఉద్యమ చరిత్రలో సమాజంలో ఎన్నో ఆటుపోట్లు కష్టనష్టాలు, అవమానాలు తిరస్కారాలు, పోలీస్ కేసులు, స్వజాతిలోనే, ఉద్యమ ద్రోహుల యొక్క వెన్నుపోట్లు,ఎదుర్కొని అల్పు ఎరగని పోరాట యోధుని వలె ఉద్యమ పోరాటం చేసి అంతిమంగా విజయం సాధించి, ఎస్సీ ఉప కులాలకు వర్గీకరణ సాధించిన ఘనత మంద కృష్ణ మాదిగకే అంకితమని, ఎస్సీ ఉపకులాల భవిష్యత్ తరాలకు ఒక మార్గదర్శని, మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ల పోరాట స్ఫూర్తిని ప్రేరణగా తీసుకొని వారి ఆలోచన విధానాలను, అనుసరించి, దేశ చరిత్రలోవిజేయుడై ఎస్సీఉపకులాల మనస్సులలో చెరగని ముద్ర వేసిన మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎం.డి ఖాజామియా, ఎం.ఎస్పి మండల శాఖ అధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ, కార్యదర్శి దూరు పరుశరాములు మాదిగ, సహాయ కార్యదర్శి ఎర్ర గోపాల్ మాదిగ, గుర్రాల ఎల్లయ్య మాదిగ,కొమిరె వెంకటేష్ మాదిగ, దూరు శివకృష్ణ మాదిగ, దూరు రవీందర్ మాదిగ, ధర్మారపు నర్సయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్,స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి

**అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు**
**18 నెలల నుంచి**
**పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు**
**యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు**
**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, అక్బర్**

తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8400 కోట్ల కు పైగా ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వికారాబాద్ జిల్లా కేంద్రంలో 300 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజుకుమార్ గౌడ్ ,అక్బర్ మాట్లడుతూ

రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను కొన్ని కాలేజీ లు బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం




కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు ముక్కు పిండి మరి ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కోనసాగింపు ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యులు పవన్, అభిషేక్ ,సిద్దార్థ ,కార్తీక్ , బద్రీనాథ్ ,ఫైజల్ ,చరణ్ ,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



అక్షర విజేత, పరకాల/ హనుమకొండ

హనుమకొండ జిల్లా పరకాల పట్టణ మున్సిపాలిటీ పరిధిలో ని రెండోవార్డ్ కు చెందినటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బొమ్మకంటి రుద్రమదేవి- చంద్రమౌళి ఇల్లు మంజూరు కావడం జరిగింది. ముఖ్య అతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రెండో వార్డులో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ఇల్లు నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఏ ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయని గత ప్రభుత్వం కేవలం అసమర్థ పాలన పరిపాలించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకునే రీతిలో నడిపిస్తున్నదని తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కట్టుకుని బాగుపడాలని అర్హులైన వారికి ఇండ్లు %శ్రీ% మంజురు చేసి వారిని ఆదుకునే రీతిలో ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి - చంద్రమౌళి, (ఎస్సీ సెల్ అధ్యక్షులు) హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, పోరండ్ల వేణు, బొచ్చు మోహన్, బొచ్చు జెమిని, దావు పరమేశ్వర్ వార్డ్ ఆఫీసర్ కృష్ణంరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మడికొండ కవిత చంగల్ రావు, రిటైర్డ్ హెచ్ఎం ఆకునూరి పుష్ప విజయ్ కుమార్, రిటైర్డ్ సిఎస్ఐ పాస్టర్ రే,,బొచ్చు ప్రకాశం మంద మహేష్ , ఒంటేరు అమర్నాథ్, కుక్ మూడి రాజారాం చుక్క శాంతి కుమార్, దుప్పటి అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలుసుకోని మాట్లాడాలి కెటిఆర్

**రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

వేల్పూర్ మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా స్థానిక గోదావరి అనే లబ్ధిదారుకు చెందిన ఇంటి నిర్మాణ పనులను రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి సోమవాం పరిశీలించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, ఎన్నికల కంటే ముందు రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు ఇల్లు లేని పేదల బాధలు విన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే వేల్పూర్ మండలంలో గోదావరి తమకు సొంత ఇల్లు ఉండాలని కలను నెరవేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. పేదలకు సొంత ఇల్లు ఉండాలనే కల నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందించడమే కాకుండా ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతమయ్యే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తమ తమ ప్రాంతాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం అయ్యేవిధంగా వారికి సహాయం అందించాలని ఆయన తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రక్రియలో ఎక్కడ కూడా పార్టీ బేధాలు, తమ మన బేధాలు చూడటం లేదని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇస్తామని వారిని మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని, 10 సంవత్సరాల కంటే ముందు ఇందిరమ్మ ఇండ్లు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఇప్పుడు కూడా మల్లి కాంగ్రెస్ పార్టీనే ప్రతి గ్రామంలో పేద వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందని అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మాట్లాడుతున్నాడని, హైదరాబాద్లో ఉంటూ డ్రగ్స్ వ్యవహారంలో ఉంటే గ్రామాలలో జరిగే అభివృద్ధి ఏమి తెలియదని, కేటీఆర్ గ్రామాలలో తిరగాలని అంతేకానీ ముఖ్యమంత్రి పై అవక్కులు చెవక్కులు చేస్తే ఊరుకునేది లేదని మానాల మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దామోదర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు రమణ, రాజేందర్, రాజేశ్వర్, లావణ్య, లహరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని గాలికి వదిలిన ప్రభుత్వం..

ప్రభుత్వ బడుల సమస్యలను పరిష్కరించాలి..స్టాలిన్
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



అక్షర విజేత, హనుమకొండ.

సోమవారం హనుమకొండ నగరంలోని అదాలత్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వానల కారణంగా బడులంతా బురద గుంటలుగా మారాయని విమర్శించారు. వెంటనే వానల వలన అయినా బురద గుంటలను మట్టితో చదును చేయించాలని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఛార్జీలను పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయకులు సందీప్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

-అఖిలపక్షం, కార్మిక సంఘాలు



అక్షర విజేత అశ్వారావుపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంకేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని. అఖిలపక్షం పిలుపునిచ్చింది. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలు ముందుకు తెచ్చింది. ఆ నాలుగు లేబర్ కోడ్లు కార్మిక జీవనాన్ని అస్తవ్యస్తం చేసేలా ఉన్నాయి.వాటిని రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కావున వామపక్షాలు, కార్మిక సంఘాలు ఏకతాటి పైకి వచ్చి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేలా కృషి చేయాలి.ఈరోజు సయ్యద్ మియాజాని భవన్లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో సిపిఐ,సిపిఎం మరియు కార్మిక సంఘాలు నేతలు పాల్గొని. జూలై 9 తారీఖున నిర్వహించాల్సిన సార్వత్రిక సమ్మె గురించి చర్చించడం జరిగింది.అన్ని పార్టీల వారు. కార్మిక సంఘాల వారు ఏకమై సమ్మెను విజయవంతం చేయాలని అఖిలపక్ష, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వగెల అర్జున్ రావు.నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ ఎంఎల్ నాయకులు గోకినపల్లి ప్రభాకర్, కార్మిక సంఘాల నాయకులు పిట్టల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

అక్షర విజేత కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచు కోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు . జూలై 9 మరియు 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయో మెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5 మరియు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0-5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉం టుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నం దున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# బడి బాటకు విద్యార్థులు రావాలంటే ఫ్రీ బస్సు వేయాలి

రేపు బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి ఆధ్వర్యంలో ధర్నా



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పాఠశాలలకు వెళ్లందుకు విద్యార్థులకు రవాణా సౌకర్యం లేక బడికి వెళ్లలేకపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకోసం బడి బాట కార్యక్రమం నిర్వహించినా రవాణా సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారని, అందువల్ల ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న బిసి,ఎస్సీ, ఎస్టీ జెఎసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు జెఎసి జిల్లా ఇంచార్జ్ మహిపాల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి జిల్లా నాయకులు సోమవారం ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడి బాటకు విద్యార్థులు రావాలంటే ఫ్రీ బస్సు వేయాలని, ప్రభుత్వ స్కూల్స్ అన్నింటికీ ఆర్టీసీ బస్సు లను కేటాయించాలి, విద్యార్థు లను స్కూల్స్ కు తరలించాలనీ డిమాండ్ చేస్తూ బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని భారీ ఎత్తున రేపు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించడం జరుగు తుందని బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి జిల్లా ఇంచార్జ్ తెలిపారు. విద్యార్థుల సమస్యలను అన్ని వర్గాల ప్రజలలోకి తీసుకెళ్లాలని జెఎసి జిల్లా ఇంచార్జ్ మహిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సాగర్, ప్రశాంత్, రాజేశ్వర్, లింగ స్వామి, గోపి పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న 8200వేల కోట్లస్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్స్ విడుదల చేయాలి

-ఈసీఐఎల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించిన యుఎస్ఎఫ్ఐ నాయకులు..




**అక్షర విజేత కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఈసీఎల్ చౌరస్తాలో యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8200 కోట్లస్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ ని విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ.... రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్ 8200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పోరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న 8158కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

**బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించి 210 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి**

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో పాటు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించిన 210 కోట్లా బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం స్థానిక గిరిరాజ్ కళాశాల నుండి నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇప్పటికీ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్లా ఊసే ఎత్తకపోవడం దారుణమని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు బిక్షం ఎత్తుకుంటున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రవేట్ డిగ్రీ యాజమాన్యాలు స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల కాకపోవడం తో వారి జీవితాలు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. వెంటనే స్కాలర్షిప్ ఫీజు రిబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ఈసందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులు తమ ఫీజులను కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థుల స్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. నిరుపేద విద్యార్థులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి చదువులకు ఆటంకం కలుగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు 8158 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, అలాగే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ సంబంధించిన 210 కోట్లా బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా బెస్ట్ అవైలబుల్ స్కీం సంబంధించిన 210 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ స్కీం కింద ఉన్న ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను పాఠశాలలకు రానివ్వని పరిస్థితి నిజామాబాద్ జిల్లాలో ఏర్పడిందని అన్నారు. వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వానికి హితవు పలికారు. అదేవిధంగా నగరంలోని ఇంటిగ్రేటెడ్ న్యాల్కల్ బీసీ హాస్టల్ విద్యార్థులకు కనీసం బాత్రూంలకు డోర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వర్ని మండలంలోని మోడల్ జూనియర్ విద్యార్థినిల హాస్టల్ లో సరిపడ భోజనాలు పెట్టడం లేదని అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. నవీపేట మండలంలోని శనివారం జరిగే మేకల సంతను వేరేచోటకు మార్చాలని నవీపేటలో ఈ మధ్యకాలంలో ఆక్సిడెంట్ ల వల్ల విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయని వెంటనే రోడ్లను మరమ్మతులు చేయాలని పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని అన్నారు లేకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు దీపిక జిల్లా ఉపాధ్యక్షులు దినేష్ జిల్లా కమిటీ సభ్యులు ఆజాద్, రాజు, గోవింద్, పరమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగాఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ



**అక్షర విజేత,గణపురం:**

గణపురం మండల కేంద్రంలో ఘనంగాఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జి కొలికపోగు వెంకటేశ్వర్లు,ఎమ్మెస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి,మండల ఇంచార్జి బొల్లి బాబు,రత్నంరవి హాజరయ్యారు. అనంతరంజెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి,రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారనీ, జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ముప్పై ఏళ్ళు రాజీలేనిపోరాటంసాగిందని పోరాట ఫలితం గానే రాష్ట్రంలో వర్గీకరణ చట్టం అమలులోకి వచ్చిందని, మాదిగలకు 9% రిజర్వేషన్లుదక్కాయన్నారు.ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న రిజర్వేషన్ ఫలాలు మాదిగ విద్యార్థులు, నిరుద్యోగులు అందిపుచ్చుకొని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకిరావాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరుముల్ల ఎల్లస్వామి, చిలువేరు ఉదయాకర్,తిక్క రాధా కిషన్, కొంపెల్లి సాంబయ్య, యువత, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎమ్మార్పీఎస్ సబ్బండ వర్గాలకు దిక్సూచిగా మారబోతుంది**
**సమాజం మద్దతుతోనే ఎమ్మార్పీఎస్ లక్ష్యాన్ని ఛేదించింది**
**పి.ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు**





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించుకోవడం నిర్వహించామని మహాజన సోషలిస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ అన్నారు. సోమవారం మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ 70 ఏళ్ల కాలంలో మాదిగలకు ఎంతో నష్టం జరిగిందనీ,ఎంతో అన్యాయానికి గురయ్యారని అన్నారు.ఎంతో వివక్షతకు గురై ఈ వివక్షను తీసేసిన ధీరుడే మంద కృష్ణ మాదిగని అదే విధంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి పెట్టినటువంటి అపర భగీరథుడు నరేంద్ర మోడీ అని తెలుపుతూ మాదిగలకు ఈ సమాజం ఎంతో రుణపడి ఉన్నారని అన్నారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లికండ్ల ఆనంద్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ కు పూలమాలవేసి వివిధ కుల పెద్దలతో కలిసి ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భవ ఉత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఎగరేసి మందకృష్ణ మాది పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికి ఒకరం తినిపించుకున్నామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉద్యమాన్ని నడిపిందంటే ఎమ్మార్పీఎస్ లో పనిచేసి ప్రాణాలు సైతం త్యాగం చేసినటువంటి నికార్సైన కార్యకర్తల త్యాగం అలాంటి ఉద్యమ వీరులకు జోహార్లు తెలుపుతూ వాళ్ళ త్యాగం ముందు ఏది కూడా తూగదని అదేవిధంగా ప్రజాస్వామ్య బద్ధంగా 30 సంవత్సరాలు ఈ ఉద్యమం ఇంత సుదీర్ఘంగా నడవడానికి సమాజంలో ఉండబడే అన్ని కులాల మద్దతు ఉన్నందువల్లనే ఈ జెండా పేదల పక్షాన నిరంతరం పోరాడుతూనే ఉందని విషయం తెలియజేస్తూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిపెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడుతూనే ఉంటుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమంలో పనిచేసే సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా వ్యవహరిస్తున్న పెండ్యాల అనంతయ్య, దళిత సంఘాల నాయకులు జగదీష్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఎస్ నర్సింలు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు యాస్కి శిరీష, ఆర్టీసీ ఉద్యోగస్తులు గోపాల్ అశోక్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు శ్యామ్, రాజు, మహిళా నాయకురాలు అన్నపూర్ణ పుష్పలత, పద్మ, సునీత, శ్రీధర్, రెడ్డి, రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జి శ్రీనివాస్, ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి మధు, మనీ అనిల్ దారుర్ మండల ఎంఆర్పిఎస్ నాయకులు అనంతయ్య రాజు, నందు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వభూమిని కాపాడండి మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్



**అక్షర విజేత, దుండిగల్ :-**

దుండిగల్ గ్రామ రెవిన్యూ లో సెర్వే నెంబర్ 684లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వభూమి నీ కొందరు పట్టపగలు కబ్జాకు యత్నించి నిర్మాణలు చేపడుతున్నారని దుందిగల్ తహసీల్దార్ మతిన్ కి పిర్యాదు చేసారు 5 సంవత్సరాల క్రితం 1000గజలు తాండ ప్రజల అవసరం కోసం మల్టి పర్పస్ కమ్యూనిటీ ఫంక్షన్స్ హాల్ నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇప్పటి వరకు కేటాయించలేదు.ప్రభుత్వ భూమి ఆక్రమించి ఖబ్జా దారులు పట్టా పగలు తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణం చేస్తుంటే చలనం లేదు.ప్రభుత్వ భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తుల నిర్మాణం చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు దుండిగల్ జిన్నారం సరిహద్దులు తెలేవరకు అక్కడ ఎలాంటి నిర్మాణలు చెపట్టాకూడదని కోరారు 684 సర్వే నెంబర్ లోని 425.24ఎకరాలు గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం జారీ చేసిన10పని గంటల పెంపు జీ.వోను రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ**

**అక్షరవిజేత, దేవరకొండ**

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ దుకాణాలు మరియు స్థాపనల చట్టం,1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జుల్కె 5న జి.వో. 282 విడుదల చేసి10 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేసే జీవోను వెంటనే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు కార్మిక సంఘాల పిలుపుమేరకు దేవరకొండ బస్టాండ్ సెంటర్ లో 282 జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.వో 282 పెట్టుబడిదారులు, కార్పోరేట్ల సంస్థల ప్రయోజనాలు,లాభాల కోసమే తెచ్చిందని జి.వో అమల్కైతే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురౌతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నారు. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది.ఈ జి.వో వల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నది ఇది పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదని విమర్శించారు కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు ఊవ్విళ్ళురితున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్‌లో ప్రతిపాధించిన 10 గంటల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో. 282 రూపంలో ముందుకుతీసుకరావడం దుర్మార్గం. కార్మిక శాఖ మంత్రిగా పారిశ్రామికవేత్త అయిన గడ్డం వివేక్ ఉండడం వలన కార్మికుల శ్రమను మరింత దోచుకోవడానికి ఇలాంటి జీవో లు స్పీడ్ గా ఇస్తున్నారని ఆరోపించారు. జుల్కె 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా ఉన్నదని ఈ చర్యలను రాష్ట్ర కార్మిక వర్గం ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, నాయకుల వడపల్లి యాదగిరి బుడిగె వెంకటేష్ కార్మికులు పొట్ట ముత్తమ్మ మాతంగి రాణమ్మ పొట్ట రాము సతీష్ పొట్ట అరవిందా అంకూరి మల్లమ్మ సిహెచ్ అంజలి అంకురి రాజలక్ష్మి సంద గల లక్ష్మయ్య ఏసోబు బి సాగర్ యాదయ్య రేణుక సుమలత ఈశ్వరమ్మ ఈరమ్మ పొట్ట దుర్గమ్మ మరియమ్మ విమల కొత్త జయమ్మ ఎం లక్ష్మయ్య కే వెంకటయ్య ఏ వెంకటయ్య వెంకటయ్య పాల్గొన్నారు



# మహిళా పోలీసు సిబ్బందికి నూతన మెలకువలతో కూడిన శిక్షణ

**వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై మరియు ధర్నా లు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమములు, భవిష్యత్తు లో వచ్చే ఎన్నికలను మొదలగునవి దృష్టిలో పెట్టుకొని మహిళా సిబ్బంది తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి నేర్చుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు తెలుసుకోవలసిన నూతన స్కిల్స్, టెక్నీక్స్ జాగ్రత్తలు, మహిళలకు తమపై తమకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడానికి కావలసిన శిక్షణ గురించి నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళా సిబ్బంది తప్పకుండా డ్రైవింగ్ నేర్చుకోవడం స్విమ్మింగ్ నేర్చుకోవడం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అన్ని రకాల మెలకువలను నేర్చుకొని తర్ఫీదు పొందే విధంగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుదని తెలిపారు. ఈ మహిళల నిరసన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ప్రతి మహిళా సిబ్బంది ఏవిధంగా తమ విధులు నిర్వహించాలి, ఏ విధంగా అట్టి మహిళలను తరలించాలో వీటి గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు, స్కిల్స్, టెక్నీక్స్ కోసం, ప్రతి ఒక్కరికి శిక్షణ కాలంలో నేర్పించడం జరుగుతుందని, ఈ శిక్షణను ప్రతి మహిళా సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణ వారం రోజులపాటు ఉంటుందని కొత్త రకాల పద్ధతులను తెలుసుకోవాలని తెలియజేశారు. ఈ శిక్షణను ప్రభుత్వ స్కూళ్లలో పి.ఈ.టి, పిడిలుగా ఉన్నవారు రెజ్లింగ్, జూడోలలో జాతీయ పతకాలు తీసుకున్నటువంటి టీచర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (ఏఆర్) రామ చంద్రరావు, నిజామాబాద్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, శేఖర్ బాబు, ప్రభుత్వ స్కూళ్లకు చెందిన సంతోషి రుద్రూర్ హైస్కూల్, అనిత, గుండారం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ రజని, దేగం జడ్పిహెచ్ఎస్ స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 126 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 126 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించండి

**కలెక్టర్కు పెన్షనర్ల వినతి**




అక్షర విజేత ఖమ్మం:

ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొంది నెలలు గడిచినా బకాయిల చెల్లింపులు జరగలేదని తక్షణంబకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సామూహిక వినతి పత్రం అందజేశారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ కు చేరుకున్న పెన్షనర్లు ఉద్యోగ విరమణ అనంతరం తమకు రావాల్సిన గ్రాట్యూటీ, జిపిఎఫ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్, కమ్యూటేషన్, టిఎస్జిఎల్ఐ తదతర మొత్తాలను చెల్లించడం లేదని వారు వినతి పత్రంలో తెలిపారు. అవి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఇదే వేదనతో ఉద్యోగ విరమణ చేసిన కొందరు తనువు చాలించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే పైన పేర్కొన్న మొత్తాన్ని అందజేసేవారని కానీ ఇప్పుడు ఏడాది గడిచినా అందించడం లేదని దీని వల్ల పిల్లల వివాహాలు, స్థిర నివాసం ఇతర ఆర్థిక అవసరాలు నెరవేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఉద్యోగ విరమణ పొందిన వారి బకాయిలను చెల్లించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్, సంఘ బాధ్యులు ఐవి భాస్కరాచారి, పి. వీరభద్రరావు, వి. మేరీ ఏసుపాదం, జి. లక్ష్మి సుజాత, ఎండి మహబూబ్ –అలీఖాన్, ఎస్ కె మహ్మద్ హుస్సేన్, కె. నాగప్రసాద్, జి. కృష్ణారావు, తాడి అంజలి, కె. అన్నమ్మ, ఎం. నారాయణ, పీవీఆర్కే ప్రసాదరావు, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**
**-ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు**





అక్షర విజేత ఖమ్మం:-

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంచి పైగా లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుచరించాల్సిన హ్యూహం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థగా నిర్మాణ కోసం సమష్టి కృషి చేద్దాం అని అన్నారు.అంతే కాకుండా గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా సత్తుపల్లి నుండి మొదలు పెట్టీ పాలేరు వరకూ అన్ని మండలాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయంవతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం రాయల నాగేశ్వర రావు , మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా, ప్రతి గ్రామంలో సమావేశం జరిపి అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు.ప్రజలకు మేము చేసే అభివృద్ధి, సంక్షేమాల గురించి వివరించి ఎన్నికల్లో లుపొందుతామన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కంటే 18 నెలల కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ఎక్కువ ఉంది అని అన్నారు.మీరు 10 ఏళ్లలో వేసిన రోడ్ల కంటే మేము 18 నెలల్లో వేసిన రోడ్లు ఎక్కువ అని 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా రాములవారి నీ దర్శించు కొని కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన వెంటనే రాములవారి నీ దర్శించుకొని ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన మేమెక్కడ అని బీరఎస్ ను నిలదీశారు. మాకు బిఆర్ఎస్ అస్సలు పోటీనే కాదు, జిల్లాలో రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ మర్చిపోయారని అన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్లు ప్రజలకు రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. అనంతరం సత్తుపల్లిలో ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశానికి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి తిలకం దిద్ది సాగనంపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భానోత్ సోమ్లా నాయక్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అను బంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారా ములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర ,బోజెడ్ల సతీష్ ,ఊరుకొండ చంద్రిక,నీలవేణి, సుగుణ, సుకన్య, బలుసు లక్ష్మీ, సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హాసకొత్తూరులో ఉచిత ఆరోగ్య శిబిరం



అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్ పల్లి మండలంలోని హసకొత్తూరు గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో చౌట్ పల్లి పీహెచ్ సి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. చౌటుపల్లి వైద్యాధికారి డాక్టర్ స్పందన పాల్గొని రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వచ్చే వ్యాధులను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మలేరియా డెంగ్యూ అతిసారా టైఫాయిడ్ లాంటి రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు వర్షాకాలం ముగిసేవరకు దోమలను నిల్వలను అరికట్టాలని, అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ స్పందన అన్నారు. ఆరోగ్య శిబిరంలో గ్రామంలోని 54 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరసయ్య, విడిసి అధ్యక్షులు, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, వైద్య సిబ్బంది మమత, అమృత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## నల్ల శ్రీకాంత్ జాంభవ్ నియోజవర్గ ఇన్చార్జ్



అక్షరవిజేత,దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి, నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ విచ్చేసి మాట్లాడుతూ, ముందుగా అందరికీ ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భవ దినోత్సవం శు భాకాంక్షలు, ఒకప్పుడు మాదిగ అని చెప్పుకోవడానికి, భయపడడం, బాధపడడం, దుఃఖపడడం, కానీ నేను మాదిగ అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను, దాని కారణం మందకృష్ణ మాదిగ అన్న, 1994 జూలై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, ప్రకాశం జిల్లా, ఇరుముడి గ్రామంలో, మాదిగ రిజర్వేషన్లు పోరాట సమితి ఎమ్మార్పీఎస్ 20 మందితో మందకృష్ణ మాదిగ అన్న స్థాపించడం జరిగింది, స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్ర అంతట వ్యాప్తించింది, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ రాజకీయ పార్టీలు, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండెను, ఎస్సీ కులాల్లో వెనుకబాటుతనాన్ని గురవుతున్నారని, విద్యా ఉద్యోగాల్లో వెనుక పడుతున్నారని, గ్రహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే, రామచంద్రన్ రాజు కమిషన్ ద్వారా 2000 సంవత్సరంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడం జరిగింది, చేసిన నాలుగు సంవత్సరాలకే 2004 లో మాల సోదరులు సుప్రీంకోర్టుకు వెళ్లి కొట్టివేపించినారు, ఎక్కడైతే కొట్టివేయబడ్డామో, మళ్లీ 2024 లో భారత సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానం అన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని, న్యాయమైన తీపి ఇవ్వడం జరిగింది, నాటి నుంచి నేటి వరకు ఒక్క మాదిగల సమస్యలే కాకుండా భారతదేశంలో అనేక రాజకీయ పార్టీలు పరిష్కరించాలని సమస్యల్ని, ఎమ్మార్పీఎస్ పరిష్కరించిందని మనం చెప్పవచ్చు. ఆరోగ్యశ్రీ కార్డు మంద కృష్ణ మాదిగ అన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పై చిన్నపిల్లలకు గుండె సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి ఆరోగ్యశ్రీ కార్డు అన్ని వర్గాలకు లభించుచున్నది, అలాగే వికలాంగుల గోస ఎవరు పట్టించుకోకపోతే, వికలాంగుల తరపున హైదరాబాద్ నిజాం కాలేజీలోని పెద్ద ఎత్తున సభ పెట్టి, వాళ్ల హక్కులు, వాళ్ల రిజర్వేషన్లు, వారికి ఆసరా పింఛన్ పెంపుదల చేయాలని, కోరడం జరిగింది, అలాగే రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతుంటే, ఢిల్లీ గడ్డపై గర్జించి తెలంగాణ రాష్ట్రానికి 30 ఫాస్ట్ ట్రాక్ కోర్టులో తెప్పించిన ఘనత మందకృష్ణ మాదిగ, తెల్ల రేషన్ కార్డు అందరికి అందుబాటులో ఉన్నది, అంటే దానికి కారణం మందకృష్ణ మాదిగ అన్నగారు, ఇలా సమాజంలో అనేక సమస్యలపై కొట్లాడి ముందుకు వెళ్తూనే, ఎస్సీ వర్గీకరణ సాధించుకుందాం, ఎస్సీ వర్గీకరణకు అన్ని విధాలుగా, సాహసకారాలు అందించినటువంటి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, బిడ్డలకు ఎమ్మార్పీఎస్ అండదండలు ఎప్పుడు ఉంటాయని, తెలపడం జరిగింది. అనంతరం మందకృష్ణ మాదిగని జన్మదిన సందర్భంగా, కేక్ కటింగ్ చేయడం జరిగింది, అనంతరం వృద్ధాశ్రమంలో, హాస్పిటల్లో, ఆహారం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, మతంగి జాన్, వంశీ, రమేష్, గణేష్, కిషోర్, తదితరులు ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు

# ఎస్పీఎం పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాల కోసం డిమాండ్

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి




కొమరంభీం జిల్లా కాగజ్ నగర్ లోని ఎస్పీఎం పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్టాఫ్ గేట్ ఎదురుగా పరిశ్రమ ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు. పరిశ్రమ పునఃప్రారంభ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన రాయితీల మేరకు స్థానిక యువతకు ఉద్యోగాలు కానీ ఇప్పటికీ స్థానికులకు అవకాశం కల్పించడంలేదని వారు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరారు.

## ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే ఉపయోగించాలి

**పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలి**
**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కె ఉపేందర్**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వికారాబాద్ జిల్లా లోని కుమ్మరి కుల వృత్తుల వారిని ప్రోత్సహించడానికి పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్లాస్టర్ అఫ్ పారిస్ ని నిర్మూలించడానికి మట్టి గణపతులను పూజించాలని రెవిన్యూ డివిజినల్ ఆఫిసర్స్, మున్సిపల్ కమిషనర్లు తహశిల్దార్ లను, యం.పి.డి.ఓ లను, జడ్.పి.టి.సి లను, ప్రజా ప్రతినిధులను యువజన సంగాలను కోరనైనదని వికారాబాద్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కే ఉపేందర్ అన్నారు.వినాయక చవితి పండగను పురస్కరించుకొని మట్టి వినాయకులు కావలసిన వారు దిగువ తెలిపిన వ్యక్తుల వద్ద నుండి పొందగలరని కే.ఉపేందర్ జిల్లా వెనుకబడిన తరగతుల అబివృద్ధి అధికారి వికారాబాద్ జిల్లా తెలియ చేయడమైనది. కావలసిన వారు కుమ్మరి కులవృత్తుల వారిని సంప్రదించగలరనీ అన్నారు.కుమ్మరి అంజిలయ్య ఫోన్ నంబర్ 9391645200 కొడంగల్,కుమ్మరి శ్రీశైలం యాలాల్ 9640518846, తాండూర్కుమ్మరి గౌరీ శంకర్ 9676038986, పరిగి కుమ్మరి అంజిలయ్య 9966466982, వికారాబాద్ సంప్రదించాలని అన్నారు.

## సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



అక్షర విజేత, మోర్తాడ్ :

ఈ నెల జూలై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్స్ పిలుపులో భాగంగా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టియుసిఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా సహాయకార్యదర్శి వి. సత్తెమ్మ మాట్లాడుతూ ఈనెల 9న దేశవాప్త సార్వత్రిక సమ్మెలో బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ వర్కర్స్, వివిధ పరిశ్రమలు పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. దేశవాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ఉపాధ్యక్షులు కే రాజేశ్వర్, జిల్లా కోశాధికారి జి అరవింద్, ప్రగతిశీల మహిళా సంఘ జిల్లా నాయకులు జి జమున, జి పద్మ, రాధక్క, నాగమణి, గంగు, రాములమ్మ, అంజలి, దశరథ్, మజిద్, లక్ష్మణ్, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



అక్షర విజేత మరిపెడ:-

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. గుండెపూడి గ్రామములో తాళ్ల మల్లయ్య ,రాంపొంగు ఉప్పలయ్య ,చిత్తరి బిక్షమామ్మ ,నీలారపు కృష్ణయ్య గంధసిరి పద్మ ,పెద్దపులి జ్యోతి ,సాగాల అచ్చమ్మ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, వైద్య సేవల కోసం దాదాపు రూ .మూడు లక్షల చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూరబోయిన ఉప్పలయ్య, పెద్దపులి శ్రీను ,పులుసు మల్లేష్, ఓర ఉప్పలయ్య, గడ్డం వెంకన్న, మరియు యూత్ కాంగ్రెస్ యువనాయకులు రేఖ ప్రవీణ్ కుమార్, రేఖ నరేష్, బోడపట్ల యాకస్వామి, సాగాల ఇమ్మనేయులు ,కలకొండ మహేష్,మనోహర్,రేఖ సతీష్, సాగాల గణేష్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య పరీక్షలకు విశేష స్పందన

అక్షర విజేత షాబాద్

షాబాద్ మండలంలోని మన్మరి గ్రామంలో మమత హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించబడింది. సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు. ఈ క్యాంపులో ఎంబిబిఎస్ డాక్టర్లు ఆవుల బాలచంద్ర, శ్యామ్ రెడ్డి, హరిప్రియ లు వైద్య సేవలు అందించగా, మమత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అర్క నరసింహారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనర్హులైన వైద్యుల వద్ద చికిత్స చేయించుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. మొగల్గిద్ద గ్రామంలో మమత హాస్పిటల్ను ఏర్పాటు చేసి ప్రతీ గురువారం సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహించిన మమత హాస్పిటల్ డైరెక్టర్కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు వాహన దారులు పాటించాలి**
**వాహనాలు నడిపినా వాహన దారులు**
**క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి : ఏసీపీ నర్సింలు**



అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ డివిజన్ గౌరారం గజ్వేల్ కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రాజీవ్ రహదారి (తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలు) బ్లాక్ స్పాట్స్ సింగాయపల్లి చౌరస్తా, ముట్రాజ్ పల్లి టి జంక్షన్ పాతూర్ టీ జంక్షన్, రిమ్మనగూడ గ్రామం కొడకండ్ల టి జంక్షన్ లకుడారం యూటర్న్ చౌరస్తా చిన్న కిష్టాపూర్ టీ జంక్షన్ కుకునూరు పల్లి ఉన్న బ్లాక్ స్పాట్స్ ను గజ్వేల్ ఏసిపి నర్సింలు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి గజ్వేల్ సిఐ సైదా గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి హెచ్ కె ఆర్ ఏఈ రవీందర్ రెడ్డి వెంకట్ రెడ్డి లతో కలసి సందర్శించారు.ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. హెచ్ కె ఆర్ ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతోధర్మో ప్లాస్టిక్ పెయింట్స్ హజ్జాడ్ మార్కర్ రేడియం స్టెడ్స్ బ్రింగ్ లెటర్స్ సైనింగ్ బోర్డ్స్ వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలు పడినాయని వాటిని పూడ్చడం జరుగుతుందన్నారు. మెయిన్ రోడ్ కు వచ్చే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామన్నారు.రాజీవ్ రహదారిపై ఇతర రోడ్లలో కార్నర్స్ వద్ద చెట్ల కొమ్మలు ఏపుగా పెరగడం వలన దగ్గరికి వచ్చే వరకు వాహనాలు వచ్చేవి కనబడుట లేదు అందువలన పెరిగిన కొమ్మలను తీసివేయడం మొదలైన పనులు చేపడతామని తెలిపారు. స్పీడ్ లేజర్ గన్ ద్వారా వేగ నియంత్రణ చర్యలు చేపడతామని తరచుగా వాహనాలు తనిఖీ చేయు మద్యం సేవించిన వారికి అతి వేగంగా వాహనాలు నడిపిన వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపినారు. వేగ నియంత్రణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనను పాటించి వాహనాలు నడిపినచో రోడ్డు ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. రాజీవ్ రహదారి మరియు ఇతర స్టేట్ హైవేలపై రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో కూడా సెల్ఫోన్ మాట్లాడవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన వేగం కంటే అధిక వేగంతో వాహనాలు నడపవద్దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది.

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కందుకూరు మండలంలోని మీర్ ఖాన్ పేట్ వద్ద ఫార్మా రైతుల కోసం కేటాయించిన ప్లాట్లను డ్రా పద్ధతి ద్వారా రైతులకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ విషం చిమ్మే ఫార్మాసిటీ వద్దని తాను మొదటి నుంచి రైతుల పక్షాన నిలబడి పోరాటం చేశానని ఆ పోరాట ఫలితంగా కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ కాకుండా గ్రీన్ ఫార్మసిటిని ఏర్పాటు చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఇక్కడి భూములు బంగారం కంటే విలువైనవిగా మారుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని దేశంలోనే అతిపెద్ద సీటీ గా పూర్తిగా ఈ ప్రాంతం అవతరిస్తుంది. ఈ ప్రాంతం నుంచి రేడియల్ రోడ్డు వెళుతున్నందున ఫార్మా రైతుల కోసం ఏర్పాటుచేసిన లేఔట్ లో ధరలు పెద్ద ఎత్తున పెరిగే అవకాశాలు ఉన్నాయని, రైతులు తక్కువ ధరలకు ప్లాట్లు అమ్ముకోవద్దని ఆయన రైతులకు సూచించారు. అలాగే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం సేకరించిన 2500 ఎకరాల పట్టా భూముల రైతులను కూడా త్వరలో పిలిపించి వారితో మాట్లాడి ఒప్పించి మెప్పిస్తామని అన్నారు. రైతుల కోరుకునే విధంగా పరిహారం అందిస్తామని ఆయన తెలిపారు. నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూముల రైతులకు కూడా అన్ని రకాలుగా న్యాయం చేస్తామని గిట్టని వారు చేస్తున్న విషప్రచానాన్ని నమ్మవద్దని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఫ్యూచర్ సిటీ ఆతరిటీ చైర్మన్ శాశంక, ఇబ్రహీంపట్నం, కందుకూరు ఆర్డివోలు అనంత రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, డీసీపీ సునీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిచ్కుందలో భాజపా నాయకుల ముందస్తు అరెస్ట్




అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి బిచ్కుంద పర్యటన సందర్భంగా బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో లేని శ్రద్ధ అరెస్ట్ చేయడంలో ఉందనీ, మీరిచ్చిన దొంగ హామీలు అమలు చేసేవరకు బీజేపీ పార్టీ పోరాడుతుందన్నారు. హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు కచ్చితంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తు, నిలదీస్తూ, అడ్డుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీలు జాదోవ్ పండరి, ముత్యం పీరాజీ, ఉపాధ్యక్షులు కమ్మరి గంగాధర్, గణపతి, అడికే రాజు పటేల్, మొగులుగొండ, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్, ధన్నూర్ విట్టల్, బుడల గంగరాజ్, తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి బిచ్కుంద పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

## ఫార్మసిటీ రైతులకు న్యాయం జరిగేలా కృషి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. అప్పటి మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తీసుకున్న ప్రత్యేక మద్దతుతో, రైతులకు ఎకరా నష్టానికి ఒక గుంట భూమి చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ విజ్ఞప్తిని అంగీకరించిన అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నాయకత్వంలో, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు పంపిణీ చేశారు.ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించబడుతున్న సందర్భంలో, కందుకూరు మండల టీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రి మహేశ్వరం మ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,కందుకూరు మండల బిఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయాలని రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత

అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలంలోని వల్లంపట్ల,వంతడ్పుల,కిష్టారావుపల్లి,గాలిపల్లి,రంగపేట గ్రామాల రైతులు కలిసి నార్లు ముదిరిపోతున్నాయని వెంటనే మధ్య మానేరు రైట్ కెనాల్ తోటపల్లి ద్వారా నీళు విడుదల చేయాలని మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. నీళ్ళు విడుదల చేయని పక్షంలో వంతడ్పుల వంతెనపై పెద్దఎత్తున దర్నా చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కేవియన్ రెడ్డి,రవిందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,పండుగ బాస్కర్,పెంటల నరేష్,శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



# ఫార్మాసిటీ ప్లాట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కెఎల్ఆర్

**ఫార్మా సిటీ ప్లాట్లు అమ్మకండి భవిష్యత్తులో గజం లక్ష రూపాయల విలువకు చేరనుంది కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**





అక్షర విజేత మహేశ్వరం

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు మండలంలోని మిరా?న్‌పేట్, ముచ్చర్ల, పంజాగూడ రెవెన్యూ గ్రామాల్లోని భూ నిర్వాసితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ప్రాజెక్టు ఒక చారిత్రాత్మక మలుపు.

ఈ ప్రాజెక్టు భూసేకరణలో తమ భూములను కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయనిర్ణయంతో కూడిన పరిహారం కింద, ప్రతి ఎకరాకు అభివృద్ధి చేసిన 121 గజాల రెసిడెన్షియల్ ప్లాట్‌లను ఉచితంగా కేటాయించడం, భూ స్వామ్య న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. రైతుల అంగీకారంతో, ప్రభుత్వ ఖర్చుతో లబ్ధిదారుల పేరుపై పూర్తి హక్కులతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. ఇది కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు, చిత్తశుద్ధికి ప్రతిబింబం.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఈ ప్రాంతాన్ని "ఫోర్త్ సిటీ"గా అభివృద్ధి చేయాలన్న గాఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. ఇది తూర్పు హైదరాబాద్ ప్రాంత అభివృద్ధికి దారితీసే ముఖ్యమైన అడుగు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ కిచన్నగారి లక్ష్మారెడ్డి, కేఎల్ఆర్ భూ నిర్వాసితులకు కీలక సూచన చేశారు: ఈ ప్రాంత అభివృద్ధి త్వరితగతిన జరుగుతుంది. రాబోయే కాలంలో ప్లాట్ల విలువ గజానికి లక్ష రూపాయల వరకు పెరిగే అవకాశముంది. కనుక ఎవరూ తమకు కేటాయించిన ప్లాట్లను తక్కువ ధరకే అమ్మకూడదు. ఇవి మీ పిల్లల భవిష్యత్తుకు ఆర్థికంగా అండగా నిలిచే విలువైన ఆస్తులు అవుతాయి," అని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, భూ నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి, న్యాయం, సమానత్వం అనే ప్రాథమిక విలువలపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో తీసుకున్న ఈ నిర్ణయం భూ నిర్వాసితుల జీవితాల్లో కొత్త ఆశలకు తలుపులు తీసింది. అన్నారు, ఈ కార్యక్రమంలో దేఫా భాస్కర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కిషన్ నాయక్, వైస్ చైర్మన్, సిహెచ్ యాదయ్య,నందిగామ నరసింహ, నడికుడి శివ ,పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించిన రాంబాబు




అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి నిర్బంధించారు. అని తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగంని తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాలను అవినీతిని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుంది అధికారం రాకముందు ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మభ్యపెడుతూ పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా నిరసన గలం కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు జిల్లా కేంద్రానికి రావాలని పిలుపునివ్వగా కార్యక్రమానికి వెళ్లనివ్వకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం సిగ్గుచేటని ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుందని అది తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నడుచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో సల్వాయి గ్రామంలో సుక్క రమేష్ అనే యువకుడు ఇందిరమ్మ ఇళ్లల్లో అక్రమాలు జరుగుతున్నాయని నిజాన్ని నిర్భయంగా సోషల్ మీడియాలో ప్రజలకు తెలియజేస్తూ ప్రశ్నించినందుకు చిత్రహింసలు పెట్టి వేధించి ఆయన ఆత్మహత్యకు కారణమైనటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులును అరెస్టు చేసి ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విశారణ జరిపించి దోషులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు, అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ, ముదుంబా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, గడ్డం వివేక్, శాంతమూర్తి యాదవ్, మాజీ సర్పంచ్లు పూనెం శ్రీదేవి, సూరిబాబు, యూత్ అధ్యక్షులు నాని, బట్ట నాగేందర్, మాంచర్ల నాగేశ్వరరావు, కొప్పుల మల్లికార్జున్, కొప్పుల వినోద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిబాబు, బద్ది ఆదినారాయణ , జానకమ్మ, కృపావతి, బొల్లె రామకృష్ణ, మల్లేష్.

## అంబటిపల్లి వాసికి దక్కిన అరుదైన గౌరవం




అక్షర విజేత ,మహాదేవపూర్:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం మారుమూల గ్రామమైన అంబటిపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన తాడూరి రవీందర్ మట్టిలో మాణిక్య లా కాకతీయ యూనివర్సిటీలో తెలుగు విభాగం నుండి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా తెలుగు విభాగం నుండి డాక్టర్ పట్టా పొందిన అంబటిపల్లి మేడిగడ్డ గ్రామానికి చెందిన తాడూరి రవీందర్ కి వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలందరూ శుభాభినందనలు తెలియజేశారు.

## బూత్ లెవెల్ ఆఫీసర్ల జాతీయ శిక్షణ తరగతులు

అక్షర విజేత నర్సింహులపేట

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం తేదీ 7-7-2025 రోజున నర్సింహుల పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నర్సింహులపేట మరియు చిన్న గూడూరు మండలాల బిఎల్వో లకు ఎన్నికల జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ , ( గణేష్ ) నర్సింహుల పేట తహశీల్దార్, (జీ రమేష్ బాబు ) ఆర్.ఐ, అఖిల్, రెవెన్యూ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్స్ (వీరన్న, యాదగిరి) మరియు రెండు మండలాల సూపర్వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ రవీందర్ రావుకు పితృవియోగం




అక్షరవిజేత, నర్సంపేట :

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి,ఖానాపురం మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు తండ్రి తక్కళ్లపెల్లి ఆగరావు సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో పరమపదించగా,నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి హజరై ఆగారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ రవీందర్ రావుకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే గారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పుర ప్రముఖులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి నాయకులు, నర్సంపేట నియోజకవర్గం వ్యాపార వాణిజ్య పుర ప్రముఖులు ప్రభుత్వ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగయ్యను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



అక్షర విజేత, పరకాల/ హనుమకొండ

హనుమకొండ జిల్లా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి సోమవారం రోజు కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పరకాల మండలం నాగారం గ్రామ వాస్తవ్యులు పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్యని పరామర్శించారు. ఈ సందర్భంగా నాగయ్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాగజ్ నగర్లోని నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం సబ్ కలెక్టర్‌కు మెమోరాండం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ ఎస్పీఎం మేనేజ్మెంట్ మరియు కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లాకు స్థానిక నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం ఇవ్వబడింది. ఐటీఐ, పాలిటెక్నిక్ ఇంజినీరింగ్, డిగ్రీ చదువుకున్న 150 మంది అర్హులైన స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2018లో పరిశ్రమ పునఃప్రారంభ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని నిరసన వ్యక్తం చేశారు.

## మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా మహేశ్వరం కేంద్రంలో ప్రత్యేక ప్రార్థనలు



అక్షర విజేత మహేశ్వరం

మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో చిన్న మసీదు లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత గురువులు ఇస్లాం బోధనలు మొహరం పండుగ చాలామంది ప్రాణ త్యాగాలు చేసి ఇస్లాంని కాపాడారని అన్నారు ముస్లింలకు నూతన సంవత్సరము మొహరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువులు సయ్యద్ ఆరిఫ్ అలీ మహేశ్వరం మండల ఖజీ సాబ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం ఉపాధ్యక్షులు సయ్యద్ సాబీర్ హుస్సేనీ ,మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా .గ్రామ పెద్దలు సయ్యద్ బషారత్ అలీ, . సయ్యద్ రషీద్ అలీ . మిర్జా సాజిద్ బేగ్ . గ్రామ యువకులు సయ్యద్ షాబాజ్ అలీ, సయ్యద్ అత్తర్ అలీ . తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్‌లో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని గుంటూరు కాలనీలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జెండను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ కొమురం భీం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్ల కోసం పోరాడి హక్కులను సాధించిందన్నారు. కార్యక్రమం లో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఉమ్మడి ఆదిలాబాదు ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు. సోమవారం కాగజ్ నగర్ పట్టణంలోని 26వ వార్డుకు చెందిన షేక్ పెంటుకు రూ. 60, 000 విలువగల చెక్కును అందజేశారు. ఆస్పత్రుల పాలైన నిరుపేదల కోసం సీఎం సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గిరిజన విద్య అభివృద్ధికి కాంగ్రెస్ మొండి చేయి

## కార్మికులను వంచించే జీవోను వెంటనే రద్దు చేయాలి సిపిఎం డిమాండ్




**అక్షర విజేత ఎర్రుపాలెం:**

కార్మికుల పని గంటలు పెంచిన జీవోను కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తూ జీవో తెచ్చిన దాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాని సమర్థించి జీవో విడుదల చేయటం కార్మికులను వంచించటమేనని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు ఆవేదన చెందారు. సోమవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు బోస్ బొమ్మ సెంటర్ వద్ద సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి జీవో 282 ప్రతులను దహనం చేసి నిరసన తెలియజేశారు, అనంతరం సగ్గుర్తి సంజీవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మద్దాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెకు సిపిఐ (ఎం) మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఆశ వర్కర్లను,కార్మికులను గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోళ్లు రూపొందించారు అన్నారు.'మే' డే స్ఫూర్తితో కార్మిక, కర్షకులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను కాకుండా గుజరాత్, కర్ణాటక రాష్ట్రంలో అమలుపరుస్తున్న 10 గంటల పని దినాలను తెలంగాణలో అమలుపరుస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ శక్తుల తొత్తులకు అనుకూల ఒప్పందాలకు నిదర్శమని దుయ్యబట్టారు. గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించక పోవటం సిగ్గుచేటు అన్నారు.కార్మికులు ఏండ్ల తరబడి పనిచేస్తున్నప్పటికీ వారి సేవలను గుర్తించి రెగ్యులర్ చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీస వేతనాలు కూడా చెల్లించకపోవడం దారుణం అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు దంతాల నాగేశ్వరావు,కలపాల రవీందర్, ఆశ వర్కర్ల కార్యదర్శి నంద్రు సుధారాణి, వెంకటరమణ,సుజాత, యేసుమని,సంధ్యారాణి, శ్రీనివాస్,సూరి,నాగేశ్వరావు, విజయ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోర్లలో ఘనంగా మొహర్రం పండుగ



**అక్షర విజేత కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలో బోర్లం గ్రామంలో కులమతాలకతీతంగా ఘనంగా పీర్ల పండుగను బాజాభజంత్రీలు డబ్బులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా బోర్లం కాశీందుల యొక్క సవారి ఘనంగా నిర్వహించడం జరిగింది మరియు దస్తగిరిదర్గా వద్ద బోర్లంమాజీ ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి యొక్క కుమారుడుమాస్టర్ పెద్దపట్లోల నిశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి దస్తగిర్లకు చాదర్ ,సేర,జండా బట్టను కప్పి తమ యొక్కమొక్కులు తీర్చుకోవడం జరిగింది సాయంత్రం దూది పీర్ల యొక్క సవారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది తర్వాత జాతర ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రజలందరూసుఖశాంతులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపట్లోళ్లవెంకటరామిరెడ్డి, దేవేందర్ రెడ్డి నిశాంత్ రెడ్డి మజీద్ కమిటీ మాజీ సదర్స్ షేక్ మహబూబ్ దడిగే హైమద్ సయ్యద్ మంజూర్ గుజ్జరిరంజిత్ కుమార్, కాదిరెడ్డి చిన్ను,బడేకాశిరాం ఫకీర్ మౌలానా ఫకీర్ సైలని ఫకీర్ సలీం ఫకీర్ ఇల్లు మమ్మాయి చిన్న కాశిరాం గ్రామ ప్రజలుప తదితరులు పాల్గొనడం జరిగింది

## సంతాపసభలో పాల్గొన్న డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..!



**అక్షర విజేత, పరకాల/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా పరకాల మండలం మల్లక్కపేట శివారులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందిన ఏకు శ్రీవాణి స్మరణలోవరంగల్ ఉమ్మడి జిల్లా స్వేరోస్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని స్వర్ణ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన స్వేరో పలకరింపు,సంతాప సభలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,లిడా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు

మొదటగా పరకాల బస్టాండ్ కూడలి నుండి ర్యాలీతో ఏకు శ్రీవాణి నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం శ్రీవాణి మృతి ప్రభుత్వ హత్యే అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ సెంటర్ చేరుకొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మొదటగా మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తదుపరి శ్రీవాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపసభను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్వేరోస్ నాయకులు, నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



**తండాల్లో మూతపడుతున్న పాఠశాలలు.**
**ఎస్టీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే ఇవ్వాలి.**
**తండాల నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి.**
**తెలంగాణ గిరిజన సంఘ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం బాల నాయక్**

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లా పానగల్

తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజనులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఏం బాల్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన విద్య అభివృద్ధికి మొండి చేయి ఇచ్చిందని గిరిజన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు వనపర్తి జిల్లాలో గిరిజల్లు అనేక సమస్యలతో ఎదుర్కొంటున్నారని. వనపర్తి జిల్లాలో 40 గిరిజన గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తండాల గిరిజన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో181 మంది 2021 నుండి 2023 వరకు గిరిజన లబ్ధిదారులకు ఎస్టి కార్పోరేషన్ ద్వారా ఎంపిక చేశారని ఎంపికైన అభ్యర్థులకు ఇప్పటివరకు పూర్తి పెండింగ్ లో ఉన్న కార్పొరేషన్ రుణాలు ప్రభుత్వ ఇవ్వకుండా రాజీవ్ వికాస పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చి ఈ పథకం ద్వారా ప్రతి గిరిజనులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం ఆచరణకు అమలు చేయలేదని గతంలో ఎంపికైన రుణాలు ఇవ్వలేదు కొత్త పథకం తీసుకువచ్చిన రాజీవ్ వికాస్ పథకం అమలు చేయలేదు ఈ ప్రభుత్వాలు గిరిజల్లకు అనేక మోసాలు చేస్తుందని వారు విమర్శించారు గిరిజల్లు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాల్లో పాఠశాలలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు నాణేమైన విద్యను అందించి గిరిజన విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పరకాల పట్టణంలో పోలీసుల విస్తృత తనిఖీలు..!



**అక్షర విజేత,పరకాల/ హనుమకొండ**

హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో సోమవారం సాయంత్రము పరకాల పోలీస్ స్టేషన్ ముందు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విటల్, ఎస్సై రమేష్ లు మాట్లాడుతూ.. పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు వివిధ ద్విచక్ర, త్రీ చక్ర, 4 చక్రాల వాహనాలు ఆపి డ్రైవింగ్ లైసెన్స్ , ఆర్ సి, పొల్యూషన్ లాంటి పత్రాలు పరిశీలించిన సరైన పత్రాలు లేని 6 మంది వాహనదారులకు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ముగ్గురికి జరిమానా విధించినారు. అనంతరము పలు వాహనదారులకు వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవాలని తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బంది, ఎస్ఐలను సిఐ క్రాంతి కుమార్ అభినందించారు.

## భవానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం భవానందపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలో 94వ ఆషాడ ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష్ప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాండురంగని కరుణ కటాక్షాలతో పాడిపంటలు సంమృద్ధిగా పండి రైతు సంతోషంగా ఉండాలని కోరారు. హరేరామ హరేకృష్ణ నామస్మరణ చేయడం వల్ల మనసుకు మనశాంతి కల్గుతుందన్నారు. రామ నామ స్మరణ సర్వ పాప హరణ అన్నారు. కడవరకు తోడుండేది రామనామం ఒక్కటే అన్నారు. ఆలయ అర్చకులు కులకర్ణి రఘు, కొడకండ్ల పవన్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

## గుమస్తా సంఘం అధ్యక్షులుగా ఆంజనేయులు

**...ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవం**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. గుమస్తా సంఘంలో మొత్తం 300 మంది ఓట్లు ఉండగా 278 ఓట్లు పోలయ్యాయి. సోమవారం గుమస్తా సంఘంలో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరిగాయి. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల అధికారులు ఫలితాలు వెల్లడించారు. గుమస్తా సంఘం అధ్యక్షుడిగా బాల ఆంజనేయులు 204 భారీ ఓట్లతో ప్రత్యర్థి కొక్కు నర్సయ్య పై గెలుపొందారు. ప్రధాన కార్యదర్శి గా గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు గా రాజ్ గణేష్ 27 ఓట్ల తో గెలుపొందారు. కోశాధికారిగా వెంకటేష్ 20 ఓట్లతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కమిటీ సంబరాలు నిర్వహించారు. వ్యాపారులు గుమస్తా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. దాడువాయి సంఘం అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అభినందనలు తెలిపారు.

## పని గంటల పెంపు జీవో 282ను రద్దు చేయాలని తహసీల్దార్ కమలాద్రికి వినతి పత్రం!

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి!!**



**అక్షర విజేత ,శివంపేట.**

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పని గంటల పెంపు జీవో నెంబర్ 282 రద్దు చేయాలని శివ్వంపేట తహశీల్దార్ కమలాద్రి కి వినతి పత్రం అందజేశారు .తెలంగాణ దుకాణములు మరియు స్థాపనాల చట్టం 1988లో సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ జులై 5న జీవో నెంబర్ 282ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దీని ద్వారా 10 దినాన్ని చట్టబద్ధం చేసిందని అన్నారు. ఈ జీవో పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు లాభాల కోసమే ఉద్దేశించబడిందని అన్నారు. ఈ జీవో అమలు అయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారని అయిన మండిపడ్డారు. జీవోలో 10 గంటల పని దినం అని చెబుతూ వారంలో 48 గంటల పని దినం మించరాదని పేర్కొన్నది. అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలకు మించకుండా ఉండాలని తెలిపిందనీ అన్నారు. ఈ జీవో ద్వారా సులభతర వ్యాపారులకు దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంది. పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడుతున్న తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలకు చేకూర్చదని అన్నారు. కార్మిక రంగంలో సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి అమలు చేస్తున్న సందర్భంలో లేబర్ కోడ్ లో ప్రతిపాదించిన పది గంటల పని దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 రూపంలో ముందుకు తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని లేకపోతే జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, సైదమ్మ ఆగమయ్య అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం లో14వ వార్డు సిసి కెమెరాలు ప్రారంభం

**-పలు కాలనీలా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- ముప్పు శ్రీనివాసరెడ్డి**



**అక్షర విజేత, కీసర నాగారం:**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి 14 వ వార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మరియు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి . ఈ సందర్భంగా కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలు తెలుసుకున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి మరియు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల ఐజిఆర్ఎస్ నిధుల ద్వారా కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు , కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ, ఆశిష్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొనడం





# జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయిస్తా జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కృషి చేస్తా**





**అక్షర విజేత బిచ్కుంద**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. మద్దెల చెరువు పిట్లం రోడ్ ను, తిమ్మా నగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్ ను మంత్రి ప్రారంభించారు. బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల రూపాయలతో నూతన రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం బండయ్యప్ప ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్, లెండి ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం చేసిందేమీ లేదని కేవలం వారి ఆస్తులు పెరిగాయని ప్రజల బాధలు తీరలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చిన 18 నెలలోనే ఎన్నో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలలో, సంక్షేమ కార్యక్రమాలలో ముందంజలో ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినులకు కాకతీయ యూనివర్సిటీ గోల్డ్ మెడల్స్




**అక్షర విజేత ఖమ్మం ః-**



కాకతీయ యూనివర్సిటీ వరంగల్ వారి 23వ స్నాతకోత్సవంలో ఖమ్మం కవిత మెమోరియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని కుమారి ఇస్రత్ పర్వీన్ (బి ఎ ), ప్రియాంక ఎమ్మెస్సీ జువాలజీ లలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కళాశాల సెక్రటరీ మరియు కరస్పాం డెంట్ కోట అప్పిరెడ్డి తెలియజేశారు. ఈ మేరకు సదరు విద్యార్థులను ఆయన అభినందించారు. తదనంతరం సెక్రటరీ మాట్లాడుతూ తమాషా కళాశాల విద్యార్థులు ఎప్పుడు ముందు ఉంటారని వారు తమ కళాశాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు. కథ 34 సంవత్సరా లుగా విద్యార్థినులు అనితర సాధ్యమైన గౌరవాన్ని వికలాశాలకు తెచ్చి పెట్టారని తెలిపారు. శకలాశాల అభివృద్ధికి సహకరించిన విద్యార్థినులకు అధ్యాపకులను ఆయన అభినందించారు. గోల్డ్ మెడల్స్ సాధించిన కళాశాల విద్యార్థులను ప్రిన్సిపాల్ కె రమణారావు వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ ఆంజనేయులు, బి ఏ విభాగాధిపతి కల్పన, బొటని విభాగాధిపతి ఎస్ గీత,ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం రంగారావు, నివేద విభాగాల అధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

## మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత వీపనగండ్ల:**

వీపనగల మండల కేంద్రంలో పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకను పురస్కరించుకొని నాయకులు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధికి, మాదిగల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణకు అలేపెరగని పోరాటం చేసిన మాదిగ జాతి ముద్ద బిడ్డ మందకృష్ణ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల శీను, మీసాల నాగరాజు పాము నాగులు రాము,

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావం మాదిగ సోదరుల సంఘీభావంతో విజయవంతం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హస్మత్పేట్, అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు మంద మధుకర్ మాదిగ, బ్యాగరి నరసింహ, తాండ్ర రంజిత్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింగ్ యాదవ్ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గడ్డం నర్సింగరావు, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, మాక్కల అశోక్, సింగారం శ్రీనివాస్ మాదిగ, తాండ్ర భాస్కర్ మాదిగ, మోషే మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినులను సన్మానం చేసిన లైన్స్ క్లబ్

**అక్షర విజేత, మోర్తాడ్ :**



మోర్తాడ్ మండలం లోని సుంకేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన అంకం శ్రీహిత, బండి అనుశ్రీ, వేముల నిహారిక ముగ్గురు విద్యార్థులను త్రిపుల్ ఐ టి బాసర ఎంపికైనందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ మోర్తాడు పూలమాలలతో శాలువాలతో సోమవారం సన్మానించారు. ముఖ్యఅతిథిగా పెద్ది సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మేలు జరిగే విషయంలో తాను ముందు ఉంటానని ఈ సంవత్సరం పిల్లలకు షూస్ అందించమని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ కూడా అందజేశామని అన్నారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. క్లబ్ తరఫున మీయొక్క సహాయ సహకారాలు మాకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైర్ పర్సన్ మామిడాల మనోహర్ ప్రోగ్రాం చైర్పర్సన్ గడ్డం నర్సారెడ్డి మండల అధ్యక్షుడు సంజీవ్ రిటైర్డ్ ఎంఈఓ రాజేశ్వర్ జాగీరపు మోహన్ రెడ్డి, ఏలాల భూమారెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి కడపటి రాజేశ్వర్ వంకారి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం గండి వద్దగల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రూ. 13.50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సంద ర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు ఆటపాటలతో ఘనంగా స్వాగతం పలి కారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి విద్యార్థుల ఇబ్బందులను తొలగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా నేడు విద్యా సంవత్సరం ప్రారంభ దశలోనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, పంపిణీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అనేక అంశాలను నేర్చుకోవచ్చునని ఉన్నత చదువుపై దృష్టి సారించి కన్న తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థు లకు సూచించారు.కార్యక్రమంలో టి జి డబ్ల్యు ఐ డి సిఈ రామచంద్రం,డి ఈ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలను అభివృద్ధి చేసుకుందాం

**సింగిల్ విండో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి జిల్లారేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో 22 లక్షల రూపాయలతో అదేవిధంగా రేవల్లి మండల కేంద్రంలో 38 లక్షల రూపాయలతో పిఎసిఎస్ నిధుల నుంచి నిర్మించిన షాపింగ్ కాంప్లెక్సను సోమవారం వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మన పల్లెలను మనమే అభివృద్ధి చేసుకుందామనీ ఈ క్రమంలోనే నాగపూర్ రేవల్లి మండల కేంద్రాల్లో నిర్మించిన దుకాణ సముదాయాలను ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ లోడే రఘు మండల తహసిల్దార్ లక్ష్మీదేవి ఎంపీడీవో నరసింహ ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలా రెడ్డి రేవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు సురేష్ గౌడ్ నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంటల బీమా అమలు చేసి రైతులను రక్షించాలి!!



**అక్షర విజేత ,శివంపేట.**

తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా కమిటీ తరఫున జిల్లా కలెక్టర్ ను కలిసి అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు ఎదుర్కొంటున్న పంట నష్టాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతుల విన్నపాన్ని మన్నించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకమును తక్షణమే అమలుపరిచి రైతులను ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు .తెలంగాణ రైతు రక్షణ కమిటీ తరపున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పత్రాల యాద గౌడ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముల మైసయ్య యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం, కార్యదర్శి బోయిని రమేష్ యాదవ్, మిరియాల చంద్రశేఖర్ ,కార్యవర్గ సభ్యులు లంబ పరశురాములు పాల్గొన్నారు.

## 'బండారు రమణ 'దశదిన కార్యక్రమానికి హాజరైన జిల్లా టిఆర్ఎస్ నాయకులు



**అక్షర విజేత ఖమ్మం:**

బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఖమ్మం మంచి కంటి భవనం నందు ఏర్పాటు చేసిన నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ మహేష్ తల్లి బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరి యు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, లింగనబోయిన సతీష్ మరియు నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఎంకెఆర్ కళాశాల విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు

**అక్షరవిజేత,దేవరకొండ**



మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో 2022%-%25 విద్యా సంవత్సరంలోని బీఎస్సీ బి.జెడ్.సి గ్రూప్ నుండి హాజీర బేగం తండ్రి మహమ్మద్ రుక్మిద్దీన్,తల్లి: ముంతాజ్ బేగం అనే విద్యార్థిని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ఇఫ్లూ సెంట్రల్ యూనివర్సిటీ లో ఎం.ఎ ఇంగ్లీష్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర నుండి అడ్మిషన్ పొందిన ఏకైక విద్యార్థిని కావడం గమనార్హం.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి, వైస్ ప్రిన్సిపల్ జి.కోటయ్య, ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ కె.పృథు,అకాడమిక్ కోఆర్డినేటర్ సి.హెచ్ లింగమయ్య, ఆంగ్ల అధ్యాపకులు ఎం. ప్రభాకర్ , వి.యాదయ్య తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థిని అభినందించారు

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# ట్రాన్స్ కో అధికారులు జర దేకో!

**మెయిన్ రోడ్డు ప్రక్కనే కంచలేని ట్రాన్స్ఫార్మర్ పొంచి ఉన్న ప్రమాదం!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి, వెల్దుర్తి, ప్రధాన రహదారి ప్రక్కన భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో బాటసారులకు ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రిక ఉన్నదని బాటసారిలు అంటున్నారు. విద్యుత్ నియంత్రికకు చుట్టూ రక్షణ కంచె లేక పోయిన అధికారులు పట్టించుకోవడం లేదు అని అంటున్నారు. అటువైపు వెళ్లిన, చిన్నపిల్లలు, ఆవులు, మేకలు, పంటి మూగజీవులు దగ్గరకు వెళ్లే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ నియంత్రిక చుట్టూ రక్షణ కంచి ఏర్పాటు చేయాలని బాటసారులు కోరుతున్నారు.



# టిజిఓ కార్యాలయంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం

**అక్షర విజేత ఖమ్మం:-**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశము టీ జీవో భవనం నందు అధ్యక్షులు కట్టా కిషోర్ మరియు కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.. ఇప్పటివరకు హౌస్ బిల్లింగ్ సొసైటీ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులు 1012 మంది సభ్యులుగా చేరడం జరిగింది. ఇప్పటివరకు హౌస్ బిల్డింగ్స్ సొసైటీ కి బ్యాంకులో రెండు లక్షల డిపాజిట్స్ 20 మంది తీసుకోవడం జరిగింది.. రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ కావలసినవారు ఈనెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోనే ఉన్న వీడియోస్ కాలనీలో ఉన్న ఎస్బిఐ నందు రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేయుటకు చివరి తేదీగా ఈ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా పలు అంశాలపై తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర ఉద్యోగుల ఐకాసా సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొని సొసైటీ సభ్యులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముందుగా నిర్ణయించిన మేరకు గెజిటెడ్ అధికారులకు మాత్రమే ఈ రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా మాకు కూడా అవకాశం కల్పించాలని అభ్యర్థన చేయడం జరిగింది. కనుక గెజిటెడ్ అధికారులు త్వరగా రెండు లక్షల రూపాయలు ఈనెల 10వ తారీఖు లోపు డిపాజిట్ చేసినట్లయితే వారికే ఇవ్వడం జరుగుతుంది. అలా కాని పక్షంలో మిగతా యూనియన్ సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవకాశం కల్పించే విధంగా సొసైటీ నిర్ణయం తీసుకుంటుంది. కనుక సభ్యులు దీనిని గమనించగలరు.ఈ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో 2011 ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న గెజిటెడ్ ఉద్యోగులు దీనిలో భాగస్వాములు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరనైనది. ఈ రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ లో ఫ్లాట్స్ మొత్తం 576 ఫ్లాట్స్ ఉన్నాయి. దీనిలో 1150 ఎస్ ఎఫ్ టి తో 2 1/2 బి హెచ్ కె 288 ఫ్లాట్స్ ఉన్నాయి.



అదేవిధంగా 1450 ఎస్ ఎఫ్ టి తో 3 బి హెచ్ కే ఫ్లాట్స్ 288 ఉన్నాయి.

గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఖమ్మం జిల్లాలోని ప్రప్రథమంగా ఉమ్మడి జిల్లా ఉద్యోగులకు అవకాశం కల్పించాలని అన్ని వసతులతో ఉండే విధంగా హైదరాబాదు స్థాయి కంటే మెరుగగా ఉద్యోగులకు ఫ్లాట్స్ నీ నిర్మించాలని సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఎస్ ఎఫ్ టి రూపాయలు 2700 గా నిర్ణయించడం జరిగింది. కనుక సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన కోరడమైనది.ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐకాస కన్వీనర్ కస్తాల సత్యనారాయణ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు మరియు, టీజీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ కొండపల్లి శేష ప్రసాద్ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ యు మహేష్ బాబు శ్రీమతి సుధారాణి డాక్టర్ సంజయ్ అదే విధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.బాటసారిలు అంటున్నారు. విద్యుత్ నియంత్రికకు చుట్టూ రక్షణ కంచె లేక పోయిన అధికారులు పట్టించుకోవడం లేదు అని అంటున్నారు. అటువైపు వెళ్లిన, చిన్నపిల్లలు, ఆవులు, మేకలు, పంటి మూగజీవులు దగ్గరకు వెళ్లే ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ నియంత్రిక చుట్టూ రక్షణ కంచి ఏర్పాటు చేయాలని బాటసారులు కోరుతున్నారు.

# ఉప్పల్‌లో మహంకాళి బోనాలు 31న నిర్ణయించిన కమిటీ సభ్యులు

**-దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు..**
**-ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి,ఈఓ వీరేశం..**



**అక్షర విజేత, ఉప్పల్:**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్లుగా తెలిపారు.బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.సమావేశంలో ఈవో వీరేశం, కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్,గుమిడెల్లి కృష్ణ,అలుగుళ్ల అనిల్ కుమార్,మేనంపల్లి ఆండాళ్లు,దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ,బికుమళ్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్ ,గుమిదేలి రాజు వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

**వ్యవసాయ కార్మిక సంఘం**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపు**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమావేశం ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. ఉద్యోగ భద్రతకు విఘాతం కలుగుతుంది. 8గంటల పని దినాలను 12 గంటలకు పెంచడం సరికాదు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలి. ఈఎస్, ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. రైతులకు కనీసం మద్దతు ధర అమలు చేయాలి. ఢిల్లీలో రైతుల చేసినా పోరాటానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించాలి. 200 రోజుల పని దినాలు పెంచి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే వ్యవసాయ కూలీలకు కూలి వేతన చట్టాలు తీసుకురావాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో తగిన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. ప్రతి మహిళకు 2500 మహిళా సాధికారిక అమలుకు నోచుకోవడం లేదు. కళ్యాణ లక్ష్మికి, గృహలక్ష్మి నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రవేటు సంస్థలకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతాల మధ్య విద్వేషాలు పెంచి కేంద్ర ప్రభుత్వం తమ పబ్బం గడుపు కుంటుందన్నారు. కార్మికులకు, కర్షకులకు నష్టం కలిగించే ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ప్రజా సంఘాల నాయకులు పగడాల యాదయ్య, చంద్రమోహన్, మధుసూదన్ రెడ్డి, కందుకూరి జగన్, సుమలత, కవిత, ప్రకాష్ కరాత్, శంకర్, పంది జగన్, గణేష్, విజయమ్మ, సామెల్, ప్రణయ్, నరసింహ, అంజయ్య, రామచందర్, జంగయ్య బుగ్గ రాములు ఎల్లేశ, సప్న తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

**త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.**





**అక్షర విజేత పటాన్చెరువు**

పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళు తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వల్లభనేని రామారావు

**అక్షర విజేత ఖమ్మం:-**

ఖమ్మం గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 50వ సంవత్సరం గోల్డెన్ జూబ్లీ అధ్యక్షులుగా వల్లభనేని రామారావు ప్రమాణ స్వీకారం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ ఎలక్ట్ ఉదయ్ పిలని పాల్గొని రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడితో మరియు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు . అసిస్టెంట్ గవర్నర్ పి.శ్రీ మహా లక్ష్మి 11 మంది నూతన కార్యవర్గ సభ్యులను రోటరీ క్లబ్ లోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఖమ్మం రోటరీ క్లబ్ అగ్రస్థానంలో ఉన్నదని , రోటరీ లింబ్ సెంటర్ ద్వారా కృత్రిమ పాదాలు అందించడమే కాకుండా రోటరీ డయాగ్నస్టిక్స్ సెంటర్ ద్వారా సరసమైన రేట్లతో ప్రజలకు సేవ అందించడం గౌరవ దగ్గ విషయమని ప్రసంశించారు . రోటరీ క్లబ్ 50వ సంవత్సరంలోకి అడుగుబెడుతున్న సందర్భంగా ( గోల్డెన్ జూబ్లీ సంవత్సరం ) లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఒక గొప్ప ప్రాజెక్టును పంపించవలసిందిగా కొత్త సభ్యులకు తెలిపి జిల్లాలోను , ప్రపంచంలోను రోటరీ యొక్క సేవలు గురించి వివరించమన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , ట్రస్టు కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , ఐ రామకృష్ణ , బి సుధాకర్ రావు , పి నాగేశ్వరరావు , మహమ్మద్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు .





# మిషన్ భగీరథ నీటి పైపు పగిలి ఏరులై పారుతున్న మంచినీరు

**రోజుల తరబడి మంచినీరు వృధాగా పోతున్న పట్టించుకోని అధికారులు.**
**నీటి వృధాని వెంటనే అరికట్టాలని గ్రామస్తుల డిమాండ్.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

మిషన్ భగీరథ కృష్ణ నీటి పై పగిలి రోజుల తరబడి మంచినీరు ఏరులై పారుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో మిషన్ భగీరథ పైపు పగిలి రోడ్డుపై ఏరులై మంచినీరు పారుతుంది. నాలుగైదు రోజులు గడుస్తున్న అధికారులు గానీ, ప్రజాపతులు గాని పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే గ్రామంలో చాలీచాలని కృష్ణ నీటి సరఫరాతో సరిపెట్టుకుంటుంటే త్రాగునీరు కళ్ళముందుతే వృధాగా పోవడం చాలా బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ ప్రజల దాహాన్ని తీర్చడానికి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వందల కిలోమీటర్ల మేర పైప్ లైన్ ద్వారా గ్రామానికి తీసుకొస్తే గ్రామంలో ఇలా వృధాగా త్రాగునీరు పోవడం అధికారుల చెవున వేసిన పట్టించు కోకపోవడం విచారకరమని, ఇకనైనా అధికారులు స్పందించి నీటి వధా అరికట్టాలని డిమాండ్ చేశారు.పగిలిన త్రాగు నీటి పైపులు వెంటనే మరమ్మత్తులు చేయాలి.గ్రామస్తుడు బిజెపి జిల్లా నాయకులు రామిడి మహేందర్ రెడ్డి. రాష్ట్రంలోని గ్రామాలలో సర్పంచులు లేక



గ్రామాల పాలన అస్తవ్యస్తంగా మారిందని ఇబ్రహీంపట్నం చెరువులో అనేక గ్రామాల నుంచి మురికి నీరు ఏరులై పారుతుంటే కొత్తగా ఉప్పరగూడ గ్రామం నుండి మిషన్ భగీరథ మంచినీరు కూడా వచ్చి చేరుతున్నాయని, గత వారం రోజులుగా త్రాగునీరు పైప్ లైన్ పగిలి ఏరులై పారి చెరువులో కలుస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం కృష్ణ నీటిని నాగార్జున సాగర్ నుండి గ్రామాలకు తరలిస్తుంటే గ్రామాలలో మాత్రం నీటిని ఇలా వృధా చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుందని అధికారులు వెంటనే ఈ పగిలిన త్రాగునీటి పైపులైను మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**పటేల్ గూడ పరిధిలో కోటి పది రూ.లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**





**అక్షర విజేత పటాన్చెరువు**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజావాణిలో 27 ఫిర్యాదులను స్వీకరించిన సీపీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ పి. సాయి చైతన్య తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామన్నారు. వివిధ ఫిర్యాదులకు సంబందించిన 27 ఫిర్యాదులను స్వీకరించారు.

# 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలి**
**-ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వారం రోజులలో పూర్తి చేయాలి**
**-మధిర పట్టణంలో జిం2 విధానంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రణాళిక.**
**-ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.**



**అక్షర విజేత ఖమ్మం:-**

జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన పటిష్ట ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, విద్యా శాఖ, తదితర అంశాలపై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి, పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటిని సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. తెలంగాణ విద్య కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ గా అభివృద్ధి చేయాలని, ఎటువంటి పొరపాట్లు రాకుండా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, దీనికి అవసరమైన నిధులను ప్రత్యేకంగా ఎస్.డి.ఎఫ్, సిఎస్ఆర్ నిధుల ద్వారా మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రతి పాఠశాలకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న 12 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. 15 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు తయారు చేసి తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆమోదం తీసుకుని అవసరమైన పరిపాలన ఉత్తర్వులు జిల్లా స్థాయిలో జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. మధిర పట్టణంలో జిం2 మోడల్ లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. 13 ఎకరాల స్థలం గుర్తించామని, అక్కడ 427 ఇండ్లు నిర్మించడానికి ప్రణాళికలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గుడిసెల్లో ఉంటున్న పేదలను ఎంపిక చేసి ఇండ్లు మంజూరుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం, సత్తుపల్లి, వైరా, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కూడా పెండింగ్ ఇండ్ల మంజూరు కోసం లబ్దిదారుల ఎంపిక బఫర్ జాబితాతో కలిపి సిద్దం చేయాలని అన్నారు. ఇందిరా మహిళా డైరీ క్రింద అవసరమైన షెడ్స్ ఉపాధి హామీ క్రింద నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దంపతులు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొన్న కారు

**భర్త అక్కడికక్కడే మృతి భార్య పరిస్థితి విషమం**
**దూపల్లి గేటు రహదారిపై ఘటన**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రెంజల్ మండలం భాగేపల్లికి చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై నిజామాబాద్ కు వస్తుండగా వెనుక నుండి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలైన భార్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాగేపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాములు(60). ఆయన భార్య ఇందిరా పని నిమిత్తం సోమవారం ఉదయం మోటార్ సైకిల్ పై నిజామాబాద్ కు బయలుదేరారు. దూపల్లి గేటు వద్దకు రాగానే బోధన్ నుండి నిజామాబాద్ వస్తున్న కారు మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో కింద పడిపోయారు. భర్త రాములు కు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రగాయాలపాలైన భార్య ఇంద్రను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎడపల్లి ఎస్సై సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంతో బాగేపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. మృతి చెందిన రాములుకు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు తెలిసింది.

# ఘనంగా ముగిసిన ఆశాడి త్రి రాత్రోత్సవాలు

**హరే రామ మంత్రం అన్నదానమయం**
**శ్రీ పాండురంగ ఆశ్రమనికి పోటెత్తిన జనం**
**భక్తులతో కిక్కిరిసిన ఆశ్రమ ప్రాంగణంలి**



**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం బావనందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమం సోమవారం రోజు భక్తజనసంద్రంతో కిక్కిరిసిపోయింది.ప్రతి ఏట సమయాన పర్జన్య దేవుడు కరుణించి వానలు గురియుగాక,వానమ్మ వానమ్మ ఒక్కసారి వచ్చిపోవమ్మ, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పాండురంగ ఆశ్రమంలో ఆశాడి ఉత్సవ భజనల్లో భగవంతుడి మదిని తాకేలా భక్తుల హృదయాలనుంచి ఎన్నో సామాజిక సంగీతాలు వెల్లువెత్తా యే.94 ఆశాడి త్రి రాత్రోత్సవాలు ఆశ్రమంలో సోమవారం వైభవంగా ముగిసాయి.ఆదివారం రాత్రి అంతా భక్తి పరవశంతో భజనలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తూ తొలి ఏకాదశి జాగరణను జనం భక్తి ప్రపత్తులతో నిర్వహించారు.కర్మ ఎవరినీ వదిలిపెట్టదు, అంటూ సోషల్ మీడియాలో యువతను చైతన్యవంతుల్ని చేసిన సింహాచల శాస్త్రి పోతన భాగవతం పై చెప్పిన హరికథ ఆబాల గోపాలాన్ని భక్తి భావంలో ఓలలాడించింది. తెల్లవారుజా ము వరకు తెల్లవారుజామున 3గంటల నుంచి భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జల్లు స్నానాల్లో పుణ్య స్నానం ఆచరించి,భజన చేసుకుంటూ రంగడి దర్శనం కోసం జనం బారులు తీరారు.అనంతరం విశేషమైన మహా అన్న పూజ క్రతువుకు అంతా సిద్ధమైంది.వేద పండితుల సమక్షంలో నిర్వాహకులు రాసిగా పోసిన అన్నం పూజ చేసి భగవంతుడికి భగవాన్ నామంతో భక్తజనుల సమక్షంలో నివేదించారు.అనంతరం భారీ స్థాయిలో నిర్మించిన సాధ మంటపంలో భక్తులను వరుస క్రమంలో కూర్చోబెట్టి స్వచ్ఛమైన మోతుకు ఆకుల ఇస్తారులలో అన్నప్రసాదాన్ని సాంబార్ ను వడ్డించారు.భక్త జనం క్రమశిక్షణతో ఒక పంక్తి తర్వాత మరో పంక్తి భోజనాలు సంబురంగా సాగాయి.వేలాదిమంది భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయగలిగామని,భక్తోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులందరికీ కృతజ్ఞతలని నిర్వాహకులు తెలిపారు.95 ఆశాడి ఉత్సవాలను మరింత వైభవంగా వీలైనంత ప్లాస్టిక్ తగ్గించుకుంటూ నిర్వహించుకుందామని,రెట్టింపు ఉత్సాహంతో మరింత పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు.



# ఖమ్మం మిర్చి మార్కెట్లో ఆగిపోయిన మిర్చి కొనుగోళ్లు

**-సమస్యలు పరిష్కారం అయ్యేదాక మిర్చి కొనుగోలు చేసేది లేదని భీష్మించుకు కూర్చున్న వ్యాపారస్తులు.**



**అక్షర విజేత ఖమ్మం:-**

వ్యాపారస్తులు బయటకు చెప్పే సమస్యలు వేరు అంతర్గత సమస్యలు వేరే ఉన్నాయంటూ రైతుల గుసగుసలు.సోమవారం కావడంతో వేల సంఖ్యలో మార్కెట్ కి తరలి వచ్చిన మిర్చి బస్తాలు.వర్షం వచ్చే సూచనలు వుండటంతో మిర్చి బస్తాలు ఎక్కడ తడుస్తాయోననే భయాందోళనలో రైతులు.వ్యాపారస్తులతో చర్చలు జరుపుతున్న మార్కెట్ సెక్రెటరీ, పాలకవర్గం. ఖమ్మం మిర్చి మార్కెట్ లో మిర్చి వ్యాపారస్తులు సిండికేట్ స్తంభించిన మిర్చి కొనుగోళ్లు. మార్కెట్లో ఉదయం నిర్వహించే జెండా పాటకు హాజరై కొనుగోళ్లు చేయకుండా వెళ్లిపోయిన మిర్చి వ్యాపారస్తులు. కొంతమంది ఖరీదు దారులు మిర్చి కొనుగోళ్లకు సిద్ధంగా ఉన్నప్పటికీ సిండికేట్ భయానికి వెనక్కు తగ్గుతున్న వైనం. రైతుల దగ్గర కొనుగోలు చేసిన మిర్చీని కొంతమేరకు ఆన్లైన్లో నమోదు చేయకుండా సరుకు బయటకు పంపించాలని వ్యాపారాలు మార్కెట్ సెక్రటరీని పాలకవర్గాన్ని డిమాండ్ చేస్తున్నట్లు గుసగుసలు.

గతంలో జీరో ఆర్ డి దందాలపై వివిధ మాధ్యమాల్లో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీరియస్ అవడంతో జీరో ఆర్ డి దందాలకు బ్రేక్ పడింది. మిర్చి మార్కెట్లో జరుగుతున్న మొత్తం తతంగం వెనుక మంత్రి తుమ్మల నాగేశ్వరావుని బదనాం చేసే కుట్ర జరుగుతోందని పలువురు వ్యాఖ్యలు. ఈ సిండికేట్ వెనక పాత్రధారులు సూత్రధారులు ఎవరున్నారని విషయంపై ఆరా తీస్తున్న ఇంటిలిజెన్స్ వర్గాలు.

